# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 290 | గురువారం 16-10-2025 | పేజీలు : 12 | వెల-3


సీఎం చంద్రబాబు 'ఉక్కు' సంకల్పంతో

స్టీల్ ప్లాంటుకు 2,400 కోట్ల సాయానికి ఉత్తర్వులు

మూడేళ్ల వరకూ విద్యుత్, నీటి చార్జీలకు ఊరట

డబ్బుకు బదులు ప్రిఫరెన్షియల్ షేర్లు చాలన్న ప్రభుత్వం

నాడు స్టీల్ ప్లాంట్ విద్యుత్ చార్జీల చెల్లింపునకు మూడు నెలలు గడువు

కోరినా జగన్ ససేమిరా

2లో

# విశాఖ ఉక్కుకు భరోసా



## పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టాం



పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ శాఖ పునర్వ్యవస్థీకరణతో మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ఈ రోజు(బుధవారం) మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌తో వారు పలు కీలక అంశాలపై చర్చించారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టినందుకు పవన్ కల్యాణ్‌కి ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు క ృతజ్ఞతలు తెలిపారు.

2లో

## సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

బెల్టు దుకాణాల ద్వారా విక్రయిస్తే బెల్టు తీయండి

ఆర్టీజీఎస్ లో జరిగిన సమీక్షలో ఎక్సైజ్ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం

త్వరలో బీర్ బాటిళ్లకూ బార్ కోడ్ పెట్టండి

2లో



## డేటా సెంటర్ ప్రెస్‌మీట్‌తో ఆకట్టుకున్న లోకేష్..

మంత్రి నారా లోకేష్ పనితీరుపై టెక్ నిపుణుడు శ్రీధర్ నల్లమోతు ప్రశంసలు

డేటా సెంటర్ పురోగతిపై లోకేష్ ప్రెస్‌మీట్‌ను విశ్లేషించిన నల్లమోతు

భావోద్వేగాలకు బదులు ఫ్యాక్ట్స్, ఫిగర్స్‌తో మాట్లాడటం లోకేష ప్రత్యేకత అని కితాబు

కంపెనీలను తీసుకురావడమే కాకుండా స్థానిక యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి

2లో



## పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని మోదీ రాక..

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ

భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు

రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని

శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణి? దర్శించుకోనున్న ప్రధాని మోదీ

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ

2లో

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



# తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కానొరెన్స్‌లో కీలకోపన్యాసం చేయనున్న మంత్రి

దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు

ఆహ్వానించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచ్

2లో



# నేడే రాష్ట్రానికి ప్రధాని రాక

2లో



13 వేల కోట్లకు పైగా పనులకు శ్రీకారం, ప్రారంభోత్సవాలు

డ్రోన్ సిటీకి ప్రధాని శంకుస్థాపన

శ్రీశైల మల్లన్న, భ్రమరాంబకు పూజలు - 'జీఎస్టీ 2.0'పై కర్నూలులో సభ - ప్రధాని పర్యటనకు సర్వం సిద్ధం

రాష్ట్ర మంత్రులంతా కర్నూలులోనే

## ఏపీ... ఇప్పుడు ట్రెండింగ్!

మంగళవారం గూగుల్‌తో ఒప్పందంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించింది. గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాకతో మరోసారి జాతీయ స్థాయిలో వార్తల్లోకి ఎక్కుతోంది. ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' తొలి సభకు కర్నూలు వేదికైంది.

# సీఐడీ పిటిషన్‌పై కౌంటర్ వేయండి



ఏసీబీ కోర్టు బెయిల్ వ్యవహారంలో ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టు ఆదేశం

తదుపరి విచారణ 29కి వాయిదా

2లో

ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ కోసం మంత్రి నివాసానికి వచ్చిన పోలీసులు

వాగ్వాదానికి దిగిన సురేఖ కుమార్తె సుస్మిత

తమ కుటుంబంపై సీఎం రేవంత్, పొంగులేటి, వేం నరేందర్ కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు

రెడ్లు అంతా కలిసి బీసీ మంత్రి అయిన తన తల్లిని అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని ఫైర్

2లో



# మంత్రి కొండా సురేఖ ఇంటి ముందు హైడ్రామా

# మార్కెట్లోకి కల్తీ మద్యం తెచ్చింది జగనే

2లో

మంత్రి కందుల దుర్గేష్



# సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

రాష్ట్రంలో ఏపీ ఎక్సైజ్ శాఖ రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వినియోగదారులు మద్యం బాటిళ్లపై బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. బుధవారం ఆర్టీజీఎస్‌లో నిర్వహించిన సమీక్షలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గతంలో మద్యం దుకాణాలను డిజిటలైజ్ చేయలేదని అందుకే క్రిమినల్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు. నకిలీ మద్యాన్ని తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నించారని అన్నారు. యాచకుడు చనిపోయినా దానిని మద్యం కేసుగా మలిచే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. మద్యం కుంభకోణంలో ఉన్న వ్యక్తులు దీనిని రాజకీయం చేసి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధపడ్డారని అన్నారు. గతంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ఏరులై పారించారన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాల ద్వారా విక్రయాలు చేసేందుకు ప్రయత్నిస్తే పీడీ యాక్టు ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే దీని కోసం చట్టాన్ని కూడా సవరించడానికి సిద్ధం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బెల్టు దుకాణాల నిర్వహణలో ఏ పార్టీ వారున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బార్ కోడ్ స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేసేలా అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. స్కాన్ చేసిన వెంటనే వివరాలు తెలిసేలా డిజిటల్ బోర్డును కూడా మద్యం దుకాణంలో వద్ద ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బాటిల్ ధర, నాణ్యత, తయారీ వివరాలు తెలిసేలా ఈ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యానికి తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**త్వరలో బీర్ బాటిళ్లకూ బార్ కోడ్ పెట్టండి**

రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌తో స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ నెల 13 తేదీ నుంచి సురక్షాయాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.

ఈ యాప్‌ను ఇప్పటి వరకూ 27 వేల మందికి పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా 53,430 మంది మద్యం బాటిల్లను స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇందులో 50,394 బాటిళ్లకు సంబంధించిన వివరాలు అక్కడికక్కడే కొనుగోలుదారులకు తెలిశాయని వివరించారు. 1348 మంది సరైన సమాచారాన్ని ఎంటర్ చేయకపోవటంతో ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని 1248 మంది స్కాన్ చేసినట్టు అధికారులు వివరించారు.

లొకేషన్ ఆధారంగా వీటిని గుర్తించామని ముఖ్యమంత్రికి తెలిపారు. యాప్ స్కాన్ ద్వారా చేస్తున్న విక్రయాల్లో ఒక్క నకిలీ మద్యం బాటిల్ కూడా వెలుగు చూడలేదని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మరింత పకడ్బందీగా వ్యవస్థను తయారు చేయాలని ఆదేశించారు. త్వరలోనే బీర్ బాటిళ్లకు కూడా బార్ కోడ్ ను పెట్టాలని సూచించారు. ఈ అంశంలో ప్రజల్లో విశ్వాసం పెంచేలా చూడాలని పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

# డేటా సెంటర్ ప్రెస్‌మీట్‌తో ఆకట్టుకున్న లోకేష్..

ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పనితీరు, దార్శనికతపై ప్రముఖ టెక్నాలజీ నిపుణుడు, 'కంప్యూటర్ మ్యాగజైన్' వ్యవస్థాపకుడు శ్రీధర్ నల్లమోతు ప్రశంసల వర్షం కురిపించారు. ఈరోజు డేటా సెంటర్ ప్రాజెక్ట్ పురోగతిపై లోకేష్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌ను విశ్లేషిస్తూ, ఆయన నాయకత్వ లక్షణాలను ప్రత్యేకంగా అభినందించారు. భావోద్వేగాలకు తావివ్వకుండా కేవలం వాస్తవాలు, గణాంకాల (ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్) ఆధారంగా లోకేష్ మాట్లాడే విధానం అంతర్జాతీయ స్థాయి బిజినెస్ లీడర్లలో మాత్రమే కనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దాదాపు 30 ఏళ్లుగా టెక్నాలజీ రంగంలో ఉన్న నిపుణుడిగా తాను లోకేష్ మాటలను నిశితంగా గమనించానని శ్రీధర్ తెలిపారు. ఒక ప్రాజెక్ట్‌ను 12 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని, కొన్ని అనుమతుల కారణంగా 13 నెలలు పట్టిన విషయాన్ని కూడా లోకేష్ దాపరికం లేకుండా, పూర్తి వివరాలతో వివరించడం ఆయనకున్న స్పష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి 'గ్రోత్ మైండ్‌సెట్' ఉన్న నాయకులు మాత్రమే ఒక అంశంపై దీర్ఘకాలం దృష్టి సారించి, అడ్డంకులను అధిగమిస్తూ లక్ష్యాన్ని చేరుకోగలరని విశ్లేషించారు. "ఒక నాయకుడిగా ఎన్నో పనుల మధ్య సమన్వయం చేసుకుంటూ, ఒక ప్రాజెక్టు పురోగతిని ట్రాక్ చేస్తూ, దాన్ని విజయవంతంగా ఒక దశకు తీసుకురావడం కమిట్‌మెంట్ ఉన్నవారికే సాధ్యం. లోకేష్ మాటల్లో ఆ కష్టం, తపన స్పష్టంగా కనిపిస్తున్నాయి," అని శ్రీధర్ నల్లమోతు అన్నారు. కేవలం కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడమే కాకుండా, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) పై కూడా ప్రభుత్వం దృష్టి సారించడం లోకేష్ సుదీర్ఘ విజన్‌కు నిదర్శనమని కొనియాడారు. ప్రతిపక్షాల విమర్శలపై కూడా ఎక్కడా సంయమనం కోల్పోకుండా, తిరిగి అభివృద్ధి ఎజెండాపైకి రావడం ఆయన పరిణతిని చూపిస్తోందన్నారు. చంద్రబాబు నాయుడు తర్వాత రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దగల సత్తా, ప్రపంచంలోని ఏ సంస్థనైనా ఒప్పించి ఏపీకి తీసుకురాగల సామర్థ్యం లోకేష్‌లో కనిపిస్తున్నాయని శ్రీధర్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఆచరణాత్మక దృక్పథం ఉన్న నాయకుడు తెలుగు సమాజానికి లభించడం ఒక అదృష్టమని ఆయన పేర్కొన్నారు.తాను ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తిని కాదని, పూర్తిగా తటస్థుడిగా, రాష్ట్ర భవిష్యత్తును ఆకాంక్షించే వ్యక్తిగా మాత్రమే ఈ విశ్లేషణ చేస్తున్నానని శ్రీధర్ నల్లమోతు స్పష్టం చేశారు.

# పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని మోదీ రాక..



జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర?యం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర?యాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యం వల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని ఓ అంచనా. ఈ క్రమంలో ప్రధాని తీసుకున్న ఈ నిర?యాన్ని స్వాగతిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణి?, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం... సభకు భారీ ఏర్పాట్లు** జీఎస్టీ 2.0 నిర?యంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. మండల స్థాయి మొదలుకుని జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణలపై కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. అలాగే వివిధ విద్యా సంస్థల్లో కూడా జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్దిని ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా... కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకు పైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం** ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అలాగే జీఎస్టీ సంస్కరణలపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారం రోజుల నుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ.. సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని** కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ. 13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ. 9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ. 1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. ఇక రూ. 2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

# విశాఖ ఉక్కుకు భరోసా

విశాఖపట్నం స్టీల్ ప్లాంటును ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. విద్యుత్, నీటి చార్జీల భారం దాదాపురూ.2,400 కోట్లను రెండేళ్ల వరకు భరించడానికి అంగీకరిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. వీటిని పదేళ్ల వరకూ చెల్లించాల్సిన అవసరం లేదని, తర్వాత ఆ మొత్తానికీ ప్లాంటులో ప్రిఫరెన్షియల్ షేర్లు ఇస్తే చాలని సూచించారు. విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం విక్రయానికి పెట్టిందని, ప్రైవేటీకరణ చేస్తుందని వైసీపీతో పాటు ఇతర ప్రతిపక్షాలు కొద్దికాలంగా పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయి. వారం క్రితం నర్సీపట్నం పర్యటనకు వచ్చిన మాజీ సీఎం జగన్ స్టీల్ ప్లాంటు ఉద్యోగులను తన వాహనం వద్దకు పిలిపించుకొని వారి నుంచి సమస్యలపై లేఖ అడిగి తీసుకున్నారు. అయితే.. ఇదే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ ఉక్కు కార్మిక సంఘ నాయకులు వచ్చి కలుస్తామంటే కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. ఎన్నో ప్రయత్నాల అనంతరం ఆయన విశాఖపట్నం వచ్చినప్పుడు విమానాశ్రయం లాంజ్‌లో కొద్దిసేపు వారితో మాట్లాడారు. విశాఖ ఉక్కు యాజమాన్యం తమకు నెల నెలా జీతాలు కూడా సరిగ్గా ఇవ్వలేకపోతున్నదని కార్మిక నాయకులు జగన్ వద్ద వాపోయారు. నెలకు రూ.100 కోట్ల విద్యుత్ బిల్లు వస్తోందని, వాటిని కూడా చెల్లించలేకపోతున్నారని, ఈపీడీసీఎల్ అధికారులు వారం వారం వచ్చి బ్యాంకులో ఎంత ఉంటే అంత తీసుకుపోతున్నారని, దీనివల్ల జీతాలు మరింత ఆలస్యం అవుతున్నాయని వివరించారు. ఓ మూడు నెలలు విద్యుత్ బిల్లుల చెల్లింపునకు గడువు ఇవ్వాలని వారు అభ్యర్థించగా జగన్ తిరస్కరించారు.

# నేడే రాష్ట్రానికి ప్రధాని రాక..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం రాష్ట్ర పర్యటనకు వస్తున్నారు. రూ.13,400 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. శ్రీశైలంలోనూ పర్యటించనున్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' సభ ముఖ్య ఉద్దేశం. రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం చేసేలా.. వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేశారు. జాతీయ స్థాయి ప్రాధాన్యంతో కర్నూలులో జరిగే సభకు స్వయంగా ప్రధాని హాజరవుతున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీశైలం, కర్నూలులో మోదీ పర్యటన కోసం పది రోజులుగా విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిపై సీఎం చంద్రబాబు బుధవారం అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లను డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ప్రధాని పర్యటన ఇలా...** ప్రధాని మోదీ తొలుత శ్రీశైలానికి చేరుకుని జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రాలు దర్శించుకుంటారు. శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్నూలు నగర శివారులోని రాగ మయూరి గ్రీన్ హిల్స్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లతో కలసి అక్కడికి సమీపంలోనే ఉన్న సభా వేదిక వద్దకు వెళతారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న డ్రోన్ సిటీకి మోదీ శంకుస్థాపన చేస్తారు. దీంతోపాటు రూ.13 వేల కోట్లకుపైగా విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం... 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' సభలో పాల్గొంటారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలు, ప్రయోజనాలను వివరిస్తారు. మొత్తంగా ఆరున్నర గంటలపాటు మోదీ పర్యటన ఉంటుంది.

# సీఐడీ పిటిషన్‌పై కౌంటర్ వేయండి

మద్యం కేసులో బెయిల్ ఇస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలన్న సీఐడీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని హైకోర్టు ఆదేశించింది. పిటిషన్‌పై విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మిథున్‌రెడ్డికి గత నెల 29న బెయిల్ ఇస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పులో ప్రస్తావించిన పలు అంశాలు కేసు దర్యాప్తు మొత్తాన్ని బలహీనపర్చేలా ఉన్నాయని సీఐడీ తన పిటిషన్‌లో పేర్కొంది. గత విచారణలో ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి అనుబంధ పిటిషన్‌పై నిర?యం తీసుకొనేవరకు బెయిల్ పిటిషన్లపై విచారణ జరపవద్దంటూ ఏసీబీ కోర్టుకు సూచించింది. ఈ వ్యాజ్యం బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్లు వేసిన నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారన్నారు. మిథున్ రెడ్డి బెయిల్ రద్దు కోసం వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా.. ఇతర నిందితుల బెయిల్ పిటిషన్లపై విచారణ జరపకుండా వేచి ఉండాలన్న ఉత్తర్వులను సుప్రీంకోర్టు తప్పుపట్టిందన్నారు. సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ.. ఒత్తిడి చేసి ఉత్తర్వులు పొందామని చెప్పడాన్ని ఆక్షేపించారు. అనుబంధ పిటిషన్‌పై నిర?యం వెల్లడించే వరకు వేచి ఉండాలని మాత్రమే హైకోర్టు ఆదేశించిందన్న విషయాన్ని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కేసులో మెరిట్స్ ఆధారంగా ఏసీబీ కోర్టు, హైకోర్టులను సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి కౌంటర్ దాఖలుకు మిథున్‌రెడ్డిని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

# మంత్రి కొండా సురేఖ ఇంటి ముందు హైడ్రామా

మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ వ్యవహారం సంచలనంగా మారింది. ప్రభుత్వం సుమంత్‌ను మంగళవారమే ఓఎస్డీ పోస్టు నుంచి తొలగించగా.. బుధవారం ఆయనను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని మంత్రి నివాసంలో సుమంత్ ఉన్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం రాత్రి మఫ్టీలో అక్కడికి వెళ్లారు. ఈ సమయంలో మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద హైడ్రామా చోటుచేసుకొంది. అక్కడికి వచ్చిన టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కొండాసురేఖ కుమార్తె సుస్మిత వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ ఇంటి బయటికి వచ్చారు అదే సమయంలో జూబ్లీహిల్స్ పోలీసులు, మీడియా కూడా అక్కడికి చేరుకున్నారు. మంత్రి సురేఖ కారులో బయటికి వెళ్లిపోగా.. సుస్మిత మీడియాతో మాట్లాడారు. అయితే తన నియోజకవర్గం హుజూర్‌నగర్ పరిధిలో ఉన్న డెక్కన్ సిమెంట్స్ కంపెనీ ప్రతినిధులను సుమంత్ రివాల్వర్‌తో బెదిరించారని మంత్రి ఉత్తమ్ సీఎంకు ఫిర్యాదు చేశారని.. ఆ కారణంతోనే మాజీ ఓఎస్డీ అరెస్టుకు రంగం సిద్ధమైందనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు టాస్క్‌ఫోర్స్ పోలీసులు వచ్చిన సమయంలోనే కొండా సురేఖ సుమంత్‌ను తన కారులో ఎక్కించుకుని వెళ్లిపోయారని సమాచారం. అయితే ఏకంగా మంత్రి నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు రాత్రి సమయంలో వెళ్లడం, ఆమె ఓఎస్డీగా పనిచేసి, ఉద్యోగం నుంచి తొలగింపునకు గురైన వ్యక్తిని అరెస్టు చేయడానికి ప్రయత్నించడం చర్చనీయాంశంగా మారింది.

**రెడ్లు అంతా కలసి మాపై కుట్ర: సురేఖ కుమార్తె సుస్మిత** సుమంత్‌ను అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసులతో కొండా సురేఖ కుమార్తె వాగ్వాదానికి దిగారు. "మేం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నామా? వేరే ప్రభుత్వంలో ఉన్నామా? సుమంత్ మా ఇంట్లో ఉన్నాడు.. అయితే తప్పేంటి? మేం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నాం. ప్రభుత్వంలో ఉన్నవారిపై ఇలా వ్యవహరించడమేమిటి?" అని పోలీసులపై మండిపడ్డారు. అనంతరం అక్కడికి వచ్చిన మీడియాతో సుస్మిత మాట్లాడారు. తన తల్లి సురేఖను, తండ్రి కొండా మురళిని వేధించేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బం?ధువులకు చెందిన డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యాన్ని సుమంత్ ఆయుధం చూపించి బెదిరించారంటూ పోలీసులు కేసు పెట్టారని.. తన తండ్రిని కూడా ఇరికించాలనే కుట్రతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, మరికొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. "డెక్కన్ సిమెంట్స్ కంపెనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి కొన్నిరోజుల క్రితం సుమంత్‌ను పిలిపించి మాట్లాడారు. అనంతరం వారిద్దరూ కలిసి డెక్కన్ సిమెంట్స్ కంపెనీకి వెళ్లారు. అక్కడ ఏం జరిగిందో తెలియదు. మరి సుమంత్‌పై కేసుపెట్టిన పోలీసులు రోహిన్‌రెడ్డిని ఎందుకు విస్మరించారు?" సుస్మిత ప్రశ్నించారు. బీసీ మంత్రి అయిన తన తల్లిని అణగదొక్కేందుకు పార్టీలోని రెడ్లు అంతా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు రాహుల్‌గాంధీ బీసీల కోసం పనిచేస్తామని చెబుతుంటే.. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చర్యలతో బీసీలను తొక్కేస్తుందా? అని ప్రశ్నించారు. తన తండ్రికి ప్రాణభయం ఉందని పేర్కొన్నారు. వరంగల్ ఈస్ట్‌లో గతంలో వేం నరేందర్‌రెడ్డి పోటీచేసి ఓడిపోయారని గుర్తుచేశారు. ఇప్పుడు తమ కుటుంబాన్ని అణగదొక్కాలనే కుట్ర వెనుక వేం నరేందర్‌రెడ్డి, కడియం శ్రీహరితోపాటు సీఎం పాత్ర కూడా ఉందని ఆరోపించారు. **సీఎం పర్యటనకు దూరంగా సురేఖ** వరంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు మంత్రి కొండా సురేఖ దూరంగా ఉండటం గమనార్హం. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దశదిన కర్మలో పాల్గొనేందుకు రేవంత్ వరంగల్‌కు వచ్చారు.

# కేటీఆర్ తీరు హాస్యాస్పదం

## ఓటరు జాబితాలో తప్పిదాలు బీఆర్ఎస్ హయాంలోవే.. : మంత్రి శ్రీధర్‌బాబు

ఓట్ చోరీ అంశంలో పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న తీరుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యవహారం ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఓట్ చోరీ జరిగిన తీరును కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సాక్ష్యాధారాలతో సహా ప్రజల ముందు పెట్టి ఉద్యమిస్తుంటే కేటీఆర్ మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఓటరు నమోదు కార్యక్రమంలో జరిగిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలకు బీఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించాలే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు. బీజేపీపాలిత రాష్ట్రాల్లో మాదిరిగానే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొన్ని సీట్లు ఓట్ చోరీకి పాల్పడే గెలిచినట్లు కేటీఆర్ చెప్పకనే చెప్పారన్నారు. మంత్రితో ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా గాంధీ భవన్‌లో బుధవారం ప్రజల నుంచి వివిధ సమస్యలపైన వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం మీడియాతో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పేద వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్న నేపథ్యంలో జూబ్లీహిల్స్ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డిపై నమ్మకం ఏర్పడిందన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచి తీరుతాడన్న నమ్మకంతో ముందుకు వెళ్తున్నామన్నారు.ఇక మంత్రుల మధ్య ఎలాంటి విభేధాలూలేవని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. కాగా, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్తు సంక్షేమ బోర్డు ఏర్పాటు చే సి అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబుకు బ్రాహ్మణ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈమేరకు మంత్రిని బుధవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చాయి.

# పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టాం

10వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ పవన్ కల్యాణ్ నూతన ఉత్తేజాన్నిఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని కొనియాడారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పవన్ కల్యాణ్ పునర్వ్యవస్థీకరణ చేపట్టారని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. ఆయన 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో కీలకోపన్యాసం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సదస్సుగా పరిగణించబడుతుంది. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆయనను ఆహ్వానించారు. దేశంలో ఈ గౌరవం పొందిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం విశేషం. ఈ సదస్సు ఈ నెల 21 నుండి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరగనుంది. గత రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తారు. అదే సమయంలో తెలంగాణలో ఈ రంగంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలను గురించి ఆయన ప్రస్తావిస్తారు.

# మార్కెట్లోకి కల్తీ మద్యం తెచ్చింది జగనే

కూటమి ప్రభుత్వం మద్యం విషయంలో పారదర్శకంగా పనిచేస్తుంటే వైసీపీ నాయకులు బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మద్యపాన నిషేధం విధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి ప్రభుత్వ మద్యం దుకాణాలు తెరిచారన్నారు. వైసీ పీ ప్రభుత్వంలో కల్తీ మద్యం కారణంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయార న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నవోదయం 2.0 ద్వారా నాటుసారాను పూర్తిగా నిర్మూలించామన్నారు. దాదాపు 21 జిల్లాలు నాటుసారా రహిత జిల్లాలుగా మార్చామని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో తప్పుడు పనులు చేసేవారిపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నా రు. ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లితే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

# ప్రధాని పర్యటన బందోబస్తుపై డీజీపీ సమీక్ష






## విధుల్లో అలసత్వం వద్దు, ప్రణాళికతో సమన్వయంగా పనిచేయాలి: డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలులో అక్టోబర్ 16న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో, బందోబస్తు ఏర్పాట్లపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఉన్నత స్థాయి పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రణాళిక ప్రకారం అందరూ సమన్వయంతో పని చేయాలని, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**పోలీసు ప్రధాన కార్యాలయంలో సమీక్ష** బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఈ సమావేశం జరిగింది. డీజీపీ వారితో పాటు అడిషనల్ డీజీ ఎన్. మధుసుధన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపినాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్య యేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి మరియు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రధాని పర్యటనకు సంబంధించిన మినిట్-టు-మినిట్ ప్రోగ్రామ్, రూట్ మ్యాప్, రాగమయూరి బహిరంగ సభ వివరాలను, గూగుల్ జియో మ్యాప్‌ను తెరపై చూపిస్తూ డీజీపీ వారికి వివరించారు.

**ప్రధాన సూచనలు:** శాఖల సమన్వయం: ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేందుకు అన్ని శాఖల సమన్వయంతో గట్టి చర్యలు చేపట్టాలి. ట్రాఫిక్ నియంత్రణ: ప్రజలకు, సామాన్య వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి. ట్రాఫిక్ అంతరాయం లేకుండా, బస్సులు/ఆటోలు రోడ్డుపై ఆపకుండా పక్కకు మళ్లించాలి. నన్నూరు టోల్‌గేట్ వద్ద అత్యవసరం అయితే పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలి (అడిషనల్ డీజీ సూచన). బహిరంగ సభ భద్రత: బహిరంగ సభకు వచ్చే బస్సుల వివరాలపై అవగాహన ఉండాలి. గ్యాలరీలలో ఉండే క్రౌడ్ పట్ల సెక్టార్ ఇంఛార్జ్ ఐపీఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి. మఫ్టీ పోలీసులను ఏర్పాటు చేయాలి. రోడ్ షో: రోడ్ షో ఉన్నచోట బ్యారికేడ్స్, రోప్ పార్టీలు సిద్ధంగా ఉంచుకోవాలి. వాలంటీర్ల సహకారం తీసుకోవచ్చు. పబ్లిక్ గ్యాలరీలలో ముందు ఉన్నవారు లేచి నిలబడి వెనుక ఉన్నవారికి ఇబ్బంది కలిగించకుండా చూడాలి. సమాచార వ్యవస్థ: మ్యాన్ ప్యాక్‌లలోని ఛానెల్‌ను ఇయర్‌ఫోన్స్‌కు కనెక్ట్ చేసుకుని ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్‌కి, పై అధికారులకు సమాచారం అందించాలి. ప్రధాని పర్యటనలో భద్రతాపరమైన అంశాలను డీజీపీ అడిగి తెలుసుకున్నారు. క్రింది స్థాయి పోలీసు సిబ్బందిని పర్యవేక్షిస్తూ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఇతర డీఐజీలు, ఎస్పీలు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





## మోదీ సభకు తరలిరండి: 19వ వార్డులో బీజేపీ భారీ బైక్ ర్యాలీ

### సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంశంపై ప్రజల్లో విస్తృత ప్రచారం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు పర్యటన సందర్భంగా, ఆయన పాల్గొనే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బిజెపి పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించాయి. బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు, 19వ వార్డు గణేష్ నగర్ ప్రాంతంలో ఈ ర్యాలీ జరిగింది.మోదీ ప్రసంగించబోయే 'సూపర్ జీఎస్టీ' ప్రధానాంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరుతూ నాయకులు నినాదాలు చేశారు.ఈ బైక్ ర్యాలీని కల్లూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి నేత ృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలిందకొండ రవి మాట్లాడుతూ, ప్రధాని మోదీ రాష్ట్రానికి రావడం మనందరికీ గర్వకారణమని, జీఎస్టీ సంస్కరణల ద్వారా సామాన్యుడికి కలిగే ప్రయోజనాలను ప్రజలందరూ తెలుసుకోవాలని కోరారు. సభను చారిత్రాత్మక విజయం సాధించేలా పార్టీ శ్రేణులు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాంమోహనరెడ్డి, మండల కార్యదర్శి శివలింగం, బీజేపీ సీనియర్ నాయకులు క ృష? మోహన్, కర్నూలు మండల కార్యదర్శి పాండు, ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్ తదితర ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ గణేష్ నగర్ వీధుల్లో హెూరెత్తిస్తూ ప్రజల ద ృష్టిని ఆకర్షించింది.

## తగ్గిన జీఎస్టీ రేట్లు ప్రజలకు నిజమైన లాభం చేకూర్చాలి".

### వ్యాపారులు కేంద్ర నిర్ణయాలను అమలు చేయాలి .

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మదు.

### ప్రజలకు అవగాహన కల్పించాలంటూ కార్యకర్తలకు పిలుపు.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** పేద, మధ్య తరగతి ప్రజల భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ రేట్లను ప్రతి వ్యాపారి ఖచ్చితంగా అమలు చేయాలని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మదు అన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ నేత ృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యం ప్రజా హితమైనది. కానీ దాన్ని వ్యాపారులు నిజాయితీగా అమలు చేయకపోతే ఉద్దేశం వ ృథా అవుతుంది" అని స్పష్టం చేశారు. జీఎస్టీ రేట్ల తగ్గింపును ప్రభుత్వం అధికార యంత్రాంగం కఠినంగా పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. "తగ్గిన రేట్ల ప్రకారం వస్తువులు అమ్ముతున్నారా లేదా అనే విషయాన్ని రెవెన్యూ, కమర్షియల్ ట్యాక్స్ అధికారులతో సమీక్షించాలని అన్నారు. బీజేపీ కార్యకర్తలు కూడా గ్రామాల, పట్టణాల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి" అని అభిరుచి మదు సూచించారు.జీఎస్టీ పాంప్లెట్లు, అవగాహనా ప్రచారాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి బీజేపీ ముందుండబోతోందని ఆయన తెలిపారు. "ప్రజల మేలు కోసం తీసుకున్న నిర?యాలను సరైన రీతిలో అమలు చేయడం బీజేపీ బాధ్యతగా భావిస్తోంది" అని స్పష్టం చేశారు. "తగ్గిన జీఎస్టీ ధరలకే విక్రయం జరగాలి ు కేంద్ర నిర?యాన్ని వక్రీకరించే ప్రయత్నాలు సహించం" అని అభిరుచి మదు హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు చేయలేని మోడీ గో బ్యాక్.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నంద్యాల పట్టణంలో సిపిఎం,సిపిఐ,సిపిఐ (ఎంఎల్) పార్టీల ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ కార్యక్రమం బాగా సక్సెస్ అయింది, నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లాకు వస్తున్న నేపథ్యంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో 300 పైగా వామపక్ష పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయకుండా మన జిల్లాకు రావడం చాలా బాధాకరం, జీఎస్టీ పేరు మీద ప్రజల యొక్క సొమ్ము 55 లక్షల కోట్లకు పైగా ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్లకు దోచి పెట్టాడు,కేవలం 48 వేల కోట్లు మాత్రమే జీఎస్టీ ద్వారా తగ్గించి, జిఎస్టిని తగ్గించి ప్రజలకు మేలు చేశారని గొప్పలు చెప్పుకుంటున్నారు. నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఇవే కాదు కడప ఉక్కు రాయలసీమ హక్కు అనే నినాదాన్ని కూడా తుంగలో తొక్కాడు, కడపకు స్టీల్ ప్లాంట్ ఇవ్వకుండా రాయలసీమకు మోసం చేశాడు ఇలాంటివి మన రాష్ట్రానికి ఎన్నో వాగ్దానాలు చేసినా మోసకారి మోడీని మన యొక్క జిల్లాకు రావడం చాలా దౌరాగ్య పరిస్థితి ఉందన్నారు. ఈ యొక్క కూటమి ప్రభుత్వ నేతలకు సిగ్గు ఉండాలా కళ్ళముందే రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతుంటే ప్రజాధనాన్ని లూటీ చేసి లక్షల మంది జనాలను మోడీ బహిరంగ సభకు తోలడం చాలా బాధాకరము కాబట్టి ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నేతలు అందరూ రాయలసీమకు రావలసిన వాగ్దానాలన్నింటినీ అమలు చేపించుకోవాల్సిందిగా వామపక్ష పార్టీలుగా కోరుతున్నాము అని తెలిపారు. లేకుంటే ఆంధ్రప్రదేశ్ ద్రోహులుగా చరిత్రలో మీరు కూడా నిలబడతారు, తక్షణమే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ,సిపిఐ (ఎంఎల్) నాయకులు పాల్గొనడం జరిగింది.



## కొల్లపురదమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్.యం తిప్పేస్వామి

**మడకశిర అక్టోబర్ 15:** నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కుంభర నాగేపల్లి గ్రామంలో శ్రీ కొల్లపురదమ్మ దేవి జాతర మహెూత్సవం సందర్భంగా కుంభరనాగే పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ నాగభూషణం (వడ్డెగెరప్ప) వారి ఆహ్వానం మేరకు బోజన విందుకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మోపురుగుండు తిప్పేస్వామి మరియు జడ్పిటిసి భూతరాజు, సర్పంచ్ తలకేర రంగస్వామి, చిగతురిపి హనుమంతరాయప్ప, రాలపల్లి లక్ష్మీనారాయణ, జే సి ఎస్ కన్వీనర్ కొంకల్లు శివకుమార్, మాజీ సింగల్ విండో చంద్రశేఖర్, ఎస్సీ సెల్‌అధ్యక్షులు రమేష్, తిమ్మలపూర్ రాయుడు, మందపల్లి రాయుడు, రఘు, నయాజ్, హరీష్, కురబరపల్లి నాగేంద్ర, తలకేర కరియప్ప మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కర్నూలులో ప్రధాని సభ ఏర్పాట్లపై మంత్రులు సమీక్ష

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి నివాసంలో హెూంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి సంధ్యారాణి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలులో ఈ నెల 16న జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు, టీడీపీ నేతలు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సభ పర్యటనలో భాగంగా, రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత , స్త్రీ శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణి పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి, గౌరు వెంకట రెడ్డి దంపతుల నివాసానికి విచ్చేశారు.ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రత, వేదిక, ప్రజల సమీకరణ, ఇతరత్రా ఏర్పాట్లపై మంత్రులు గౌరు దంపతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ కూడా పాల్గొన్నారు. భారత ప్రధానమంత్రి పర్యటన విజయవంతం అయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నేతలంతా సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా, హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ... ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైనదనీ, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ.. మహిళలు, యువత అధిక సంఖ్యలో సభకు హాజరయ్యేలా క ృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి



**మహానంది, పల్లె వెలుగు** ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్సై ఎన్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ...చేతిలో ఫోన్లు ఉన్నాయి కదా అని అనవసరమైన యాప్ లు డౌన్లోడ్, లింకులు ఓపెన్ చేయకూడదన్నారు.సైబర్ నేరగాళ్లు వివిధ రూపాలలో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నారని తెలిపారు.ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ నెంబర్లు చెప్పాలంటే చెప్పవద్దని తెలిపారు. తక్కువ ధరలకు వస్తువులను ఆన్లైన్లో పెట్టి కొనుగోలు చేయాలని మోసం చేస్తున్నారని వాటిపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రజలు ఎవరితోనూ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, ఓటీపీలు పంచుకోవద్దన్నారు.డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు పోలీసులమని, సీబీఐ అధికారులమని, ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ వీడియో కాల్స్ చేస్తూ మీ మీద కేసు నమోదైందని, గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారని, మీరు అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నారని,వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఉద్యోగ మోసాలు అధిక జీతాలు వాగ్దానం చేసి, రిజిస్ట్రేషన్ లేదా ట్రైనింగ్ పేరుతో డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు.పోలీసులు ఎవరికీ కూడా వీడియో కాల్ ద్వారా అరెస్టు గురించి సమాచారం చెప్పడం పోలీసుల పని కాదన్నారు.సోషల్ మీడియా మోసాలు నకిలీ ప్రొఫైళ్లతో బంధువులు, స్నేహితుల పేరుతో డబ్బులు అడుగుతున్నారన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు కాల్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తె అటువంటి ఫోన్ నెంబర్లను బ్లాక్ చేసి ఆ సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో గాని లేదా డయల్ 100 ద్వారా గానీ సమాచారం అందించాలన్నారు. బాధితులు ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని,లేదా వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్మునంతా తిరిగి రికవరీ చేసి ఇప్పించేందుకు పోలీసులకు అవకాశం ఉంటుందన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో టూరిజంకు జోష్: డా. వేణుగోపాల్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నూతన జీఎస్టీ స్లాబుల సవరణ వల్ల జిల్లా టూరిజం రంగానికి కొత్త ఊపు వచ్చిందని సెట్కూర్ సీఈఓ డాక్టర్ కె. వేణుగోపాల్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెట్కూర్, మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో లాడ్జిలు, రెస్టారెంట్లలో లి'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్'లిపై ప్రచారం నిర్వహించారు.డా. వేణుగోపాల్ మాట్లాడుతూ, బడ్జెట్ హెూటళ్లలో జీఎస్టీని 12% నుంచి లి5%కు, ప్రీమియం హెూటళ్లలో 18% నుంచి లిలి12%లికు తగ్గించడం జరిగిందని తెలిపారు. ఈ తగ్గింపు వలన పర్యాటక ప్రాంతాలకు వెళ్లే వారికి, వ్యాపార పర్యటనలు చేసే వారికి చాలా డబ్బు ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ రవి చంద్ర మాట్లాడుతూ, హెూటల్ యజమానులు ఈ తగ్గింపును తప్పకుండా బిల్లులో వినియోగదారులకు చూపించాలని కోరారు. ప్యాకేజీలు తగ్గడం వలన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పుణ్యక్షేత్రాల సందర్శన కూడా పెరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం మేనేజర్ వినోద్, సెట్కూరు సిబ్బంది పాల్గొన్నారు.

## వీరారెడ్డి చేతిలో మోసపోయిన బాధితులకు భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే



**దొర్నిపాడుఅక్టోబర్ 15 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడుగ్రామానికి చెందిన చాలామంది పేద ప్రజలు లక్షల డబ్బులు వీరారెడ్డి ఆయన అల్లుళ్లు రాజారెడ్డి ,మహేష్ రెడ్డి లు పెట్టినహెల్త్ అండ్ హెల్త్ స్కీమ్ పేరుతో లక్షల డబ్బులు వసూలు చేసి ప్రజలను మోసం చేశారు, ఒక్కొక్కరు మూడు లక్షల 50 వేలు చొప్పున సుమారు 4000 మంది బాధితులు డబ్బులు చెల్లించి వీరి చేతిలో మోసపోయారు మోసపోయిన బాధితులు గత రెండు రోజులుగా రోడ్డుపై టెంటు వేసుకొని రోడ్డుపైనే వంట వార్పు చేసుకునితింటూనిరసన దీక్షను చేపట్టారు, వీరి దీక్షకు మద్దతుగా ఆళ్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్య రాలుభూమా అఖిలప్రియ సంఘీభావం తెలుపుతూ బాధితులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చారు మీ సమస్య తీరేంతవరకు పోరాటం కొనసాగించాలని వారికి మద్దతును పలికారు, మీకు భోజనం సదుపాలను అవసరమైతే మరో షామియా సెంటర్లను కూడా వేయిస్తానని ఆమె బాధితులతో అన్నారు దీక్ష శిబిరం వద్ద డీఎస్పీలు ఎస్సైలు, సిఐలు పోలీస్బందోబస్తు ఉన్నారు

# ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలుపుతాం



## - నంద్యాలలో రాష్ట్ర మంత్రుల బృందం సమీక్ష.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** రాయలసీమ అభివృద్ధికి కేంద్ర బిందువైన ఉమ్మడి కర్నూలు జిల్లాలో అక్టోబర్ 16వ తేదీన జరగనున్న భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రుల ఉన్నత స్థాయి బృందం ఈరోజు నంద్యాలకు చేరుకుంది. ఈ చారిత్రాత్మక పర్యటనను విజయవంతం చేసే కార్యాచరణపై చర్చించేందుకు నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రుల బృందం పార్టీ ముఖ్య నాయకులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో గౌరవనీయ మంత్రులు న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, రవాణా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి, పత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే రాధాకృష?, శాప్ చైర్మన్ రవి నాయుడు, నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు ఆలం నర్సం నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు సంయుక్తంగా మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి పెద్దపీట వేస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మన ప్రాంతానికి రావడం అత్యంత సంతోషదాయకమని . ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ పర్యటన మరింత ఉత్తేజాన్ని ఇస్తుంది" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి సభకు ఉమ్మడి కర్నూలు జిల్లా నలుమూలల నుండి లక్షలాదిగా తరలివచ్చే ప్రజలు, అభిమానులు, మరియు పార్టీ కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు . పోలీసు, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని నిర?యించామన్నారు . ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ఎలా పనిచేయాలనే దానిపై మంత్రులు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామం నుండి ప్రజలను చైతన్యవంతం చేసి, సభకు తరలించే బాధ్యతను నాయకులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటన కేవలం ఒక రాజకీయ సభ కాదని, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికి ఒక నూతన అధ్యాయం కానుందని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి పర్యటన ద్వారా ఈ ప్రాంతానికి నూతన పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులపై



స్పష్టమైన హామీ లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి రాయలసీమ ప్రజల తరఫున అపూర్వమైన, చారిత్రాత్మక స్వాగతం పలకడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని మంత్రుల బృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , ఏవీఆర్ ప్రసాద్ , కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , శ్రీదేవి , జైనాబి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , మాజీ కౌన్సిలర్లు శివశంకర్ యాదవ్ , కొండారెడ్డి , కృపాకర్ , 14వ వార్డు ఖలీల్ , దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి , ఉప్పరి సురేష్ కుమార్ , గాలి చంద్రశేఖర్ , కామిని మల్లికార్జున , చిన్నంశెట్టి శ్రీనివాసులు , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , నంద్యాల మండలం ,గోస్పాడు మండలం ఎంపీడీవోలు మరియు ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన వ్యతిరేకిస్తూ వామపక్షాలు ఆధ్వర్యంలో నిరసన



**కోసిగి పల్లె వెలుగు.** మన ప్రాంతానికి ఏ మాత్రం ప్రయోజనం లేని ప్రధాని పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వీరేష్ , అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం , సిపిఐ పార్టీ నాయకులు రాముడు , గోపాల్ , రాజులు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తామని వలసలు నివారించి , ఉపాధి కల్పిస్తామని చెప్పి ఇంతవరకు ఒక పైసా కూడా కేటాయించలేదని విమర్శించారు. జీఎస్టీ సుంకాల తగ్గింపు పై కర్నూల్ లో నిర్వహించే సభలో మాట్లాడేందుకు ఈనెల 16 న కర్నూలుకు రావటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రానికి ప్రధాని రావడం ఇదే మొదటిసారి కాదు ఇంతకుముందు అనేకసార్లు వచ్చి రాష్ట్రానికి మాత్రం ఎలాంటి ప్రయోజనం కలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017లో ప్రధాని మోడీ 28 శాతం వరకు జీఎస్టీ విధించినప్పుడే వామపక్ష పార్టీలు వ్యతిరేకించాయని జీఎస్టీ విధించిన దేశాలు అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. 2017 నుండి 55 లక్షల కోట్లు ప్రజల నుండి జీఎస్టీ వసూలు చేసిన కేంద్రం 48 వేల కోట్ల భారాన్ని తగ్గించి పండుగ చేసుకుంటుందని విమర్శించారు. రాష్ట్రాలకు తగ్గుతున్న ఆదాయంపై అన్ని రాష్ట్రాలు కేంద్రానికి లేఖ రాస్తే మన ముఖ్యమంత్రి మాత్రం రాష్ట్రమంతటా వేలాది సభలు జరిపి నరేంద్ర మోడీ జపం చేస్తున్నారనన్నారు. వెనుకబడిన రాయలసీమలో కడప ఉక్కు పరిశ్రమ స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రపాలకులు హామీ ఇచ్చిన ఇంతవరకు అమలు కాలేదనన్నారు. అదేవిధంగా ? కాలేదనన్నారు. అదేవిధంగా విశాఖ ఉక్కును ప్రవేట్ పరం చేయమని చెప్పి 43 యూనిట్ లను ప్రైవేటీకరిస్తూ వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నారనన్నారు. కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో సాగునీరు ప్రాజెక్టులు లేక ఉపాధి పనులు లేక రైతులు వ్యవసాయ కూలీలు సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్న సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం కానీ వలసలు నివారణకు గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టకుండా ప్రజలకు మేలు చేశామని సభలు పెట్టుకోవడం విచారకరమనన్నారు. ప్రధాని మోడీ పర్యటన వల్ల ప్రజాధనం దుర్వినియోగం తప్ప ప్రజలకు జరిగే మేలు శూన్యమని కావున ప్రజలు మోడీ పర్యటన వ్యతిరేకించాలని వామపక్ష పార్టీలు కోరాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ , సిపిఎం పార్టీ నాయకులు ఓంకార స్వామి , రామకోటి , హనుమంతు , నాగేంద్ర , చిన్నన్న , వెంకటేశులు , గుర్రం.వీరేష్ , గోపాల్ , ఉలిగయ్య , నరసింహులు , మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు అమీర్ , ఆంజనేయులు , ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# జీవ శిలీంద్ర నాశకాలతో తెగుళ్ళ నివారణ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 16 :** జీవ శిలీంద్ర నాశకాలతో తెగుళ్లను నివారించవచ్చునని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న సోమయాజుల పల్లె గ్రామంలోని వరి పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించారు. మండలంలో 30 వేల ఎకరాల్లో సాగుచేసిన వరి పంట ఈనే దశనుండి పక్ వ దశలో ఉన్నందున అకాల వర్షాలకు మబ్బులతో కూడిన వర్షం వలన వివిధ తెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉందని ఏఓ తెలిపారు. వరి పంటను పదే పదే ఒకే పొలంలో వేయడం వల్ల భూమి చౌడుబారుతుందని గంధక శాతం అధికమవుతుందని తెలిపారు. అలాంటి పొలాలలో 20-20-13 వంటి మందులను వాడరాదని ప్రతి రెండు సీజన్లకు ఒకసారి ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేట్ వేయడం ద్వారా జింకు లోపాన్ని నివారించవచ్చునని సూచించారు.

**జీవ శిలీంద్ర నాశకాలతో తెగుళ్ల నివారణ** వరిలో వచ్చే తెగులు మరియు పురుగుల నివారణకు రసాయన మందులకు బదులుగా జీవ శిలీంద్ర నాశనలను ఉపయోగించాలని నారు నాటే ముందు సూడోమోనాస్ మిశ్రమాన్ని నారుమల్ల లో కలిపి నారు పట్టాలను 15 నిమిషాలు ఆ మిశ్రమంలో ముంచి నాటితే పంట దృఢంగా ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు. ఎండు తెగులు, కాండం కుళ్ళు తెగుళ్ల నివారణకు సూడోమోనాస్ జీవ శిలీంద్ర నాశని ప్రతి 20 లీటర్ల పంపు నీటికి 100 మిల్లీల చొప్పున రెండు సార్లు పిచికారి చేయాలని ఏవో సూచించారు.

**కాటుక మాని పండు తెగులు**

పసుపు రంగు శిలీంద్ర బీజాల సముదాయం గింజల పై నలుపు రంగులోకి మారి పంట నష్టం కలుగజేస్తుందని ఏవో తెలిపారు. దీని నివారణకు పొలంలో గట్లపై కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని ఎకరాకి ఒక కిలో బాసిల్లస్ సబ్ డిలిస్ పొడి 25 కిలోలు బాగా చెవికిన పశువుల ఎరువుతో కలిపి భూమిలో చల్లిన తర్వాత పొలాన్ని కలియ దున్నాలని అన్నారు. కాపర్ హైడ్రాక్సైడ్ 77% 250 గ్రాములు ఎకరానికి పొట్ట దశ మరియు 50% పూత దశలో పిచికారి చేయాలని అన్నారు. 25 శాతం ఈసీ 200 మిల్లీలీటర్లు



ఎకరానికి పొట్ట దశ మరియు 50% పూత దశలో పిచికారి చేయాలని అన్నారు. ప్రాఫి కొనజోల్ 25% ఒక్క మిల్లీలీటర్ నీటికి కలిపి పొట్ట దశలో మరియు వెన్నులు పైకి వచ్చు దశలో సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలని తెలిపారు. అనంతరం ఏ కోడూరు రైతు సేవ కేంద్రం నందు రిజిస్టర్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, ప్రియాంక పలువురు రైతులు పాల్గొన్నారు

# కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన: భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత ప్రధాని నరేంద్ర మోదీ రేపు (అక్టోబర్ 16వ తేదీ) కర్నూలు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ భద్రతా ఏర్పాట్లను బుధవారం స్వయంగా పరిశీలించారు. ప్రధాని పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టారు. కర్నూలు నగర శివారులోని ఓర్వకల్లు మండలం, నన్నూరు టోల్‌ప్లాజా సమీపంలో ఉన్న రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో నిర్వహించనున్న 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభ ఏర్పాట్లను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా క్షుణ?ంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను, బందోబస్తు ప్రణాళికను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధాని మోదీ పర్యటించే మార్గాలు, హెలిప్యాడ్, బారికేడ్లు, వీఐపీ గ్యాలరీలు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ప్రదేశాల వద్ద భద్రతా ఏర్పాట్లను డీజీపీ స్వయంగా పర్యవేక్షించారు. పర్యటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణలో డీజీపీ వెంట అడిషనల్ డీజీ ఎన్. మధుసూధన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. అంతేకాకుండా, రాష్ట్రంలోని పలువురు డీఐజీలు మరియు ఎస్పీలు ఈ భద్రతా ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు. డీజీపీతో పాటు డీఐజీలు కోయ ప్రవీణ్, సత్య యేసు బాబు, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, ఫకీరప్ప కాగినెల్లి, సీతారాంబీ ఎస్పీలు విక్రాంత్ పాటిల్, జగదీష్, కృష? కాంత్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, దీపికా పాటిల్, పరమేశ్వర్ రెడ్డి, చక్రవర్తి, శ్రీనివాసరావు, గంగాధర్ రావు, ధీరజ్ కునుబిల్లి, సుమిత్ సునీల్, ట్రైనీ ఐపీఎస్ అధికారులు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు సహా భారీ సంఖ్యలో పోలీసు అధికారులు భద్రతా పర్యవేక్షణలో ఉన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.

# ఖాళీ అవుతున్న ఊళ్ళు





**కోసిగి.** రైతు పంటకు గిట్టుబాటు ధర లేక వలస బాట పడుతున్నారు. పట్టణాల్లో దినసరి కూలీలుగా మారుతున్నాడు. అన్నం పెట్టే రైతన్న అపాట్ ట్మెంటులో వాచ్మేన్ గా పనిచేస్తున్నాడు. పంటకు తెచ్చిన అప్పులు తీర్చలేక పిల్ల పాపలతో కలిసి సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. గత వారం రోజుల నుంచి కోసిగి మండలంలో కోసిగి , సజ్జలగూడెం , జంపాపురం , దుద్ధి , కోల్మన్ పేట , కామన్ దొడ్డి , దొడ్డి.బెళగల్ , పల్లెపాడు , చింతకుంట , నేల కోసిగి , వందగల్లు తదితర గ్రామాల్లో వేలాదిమంది వలస బాట పట్టారు. గ్రామలు ఎక్కడ చూసినా నిర్మానుషంగా మారాయి. ఏ గ్రామానికి వెళ్లిన , ఏ వీధికి వెళ్ళినా తాళం వేసిన తలుపులే కనబడతాయి. స్థానికంగా పనులు లేకపోవడం అదే విధంగా వేరే పట్టణాలకు వలస వెళ్తే అక్కడ పిల్లాపాపలతో కలిసి కుటుంబమంతా పని చేసుకుని కొంత డబ్బు వెనకేసుకుని పంట కోసం తెచ్చిన అప్పులను తీర్చడానికి వెళుతున్నారు. మండలం నుంచి తెలంగాణ , కరా?టక రాష్ట్రాలకు వందలాది వాహనాల్లో మూట ముల్లె సర్దుకుని వలస వెళుతున్నారు. ప్రభుత్వాలు మారిన ఇంతవరకు మండల ప్రజల తలరాత మారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదేపదే నాయకులు వచ్చి ఆదుకుంటామని చెబుతారే తప్ప , ఇంతవరకు కోసిగిలో స్థానికంగా దాదాపు పదివేల మందికి ఉపాధి కల్పించే విధంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని మండల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా చిన్న సన్నకారు రైతులు పంట ఉండే మరి కొంతమంది రైతులు పక్కనే ఉన్న కరా?టక రాష్ట్రం రాయచూరుకు ప్రతిరోజు రైలులో వెయ్యి మంది కూలీగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికే మండలం నుంచి వెయ్యి కుటుంబాలకు పైగానే వలస వెళ్లాయి. జిల్లా రాష్ట్రస్థాయి అధికారులు , నాయకులు స్పందించి మండలాన్ని కరువు మండలంగా గుర్తించి స్థానికంగా ఉపాధి కలిగించే విధంగా ఆలోచనలు చేయాలని కోరుతున్నారు..



# శునకానికి పంచ దినకర్మ




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 15 :** మనిషి మచ్చిక చేసుకున్న మొదటి జంతువులలో శునకానికి ప్రధాన పేరు ఉంది. వీటి ప్రవర్తన మరియు జీవనశైలి మనిషితో దగ్గర సంబంధం కలిగి ఉంటాయి. అత్యంత విశ్వాసపాత్రమైన జంతువులుగా పరిగణించబడతాయి. కుక్కలు తమ ఆనందాన్ని తోక ఊపడం ద్వారా వ్యక్తపరుస్తాయి. భారతదేశంలో కుక్కను కాలభైరవుడిగా పూజిస్తారు. కుక్క లక్షణాలలో విశ్వాసం స్నేహం విధేయత వంటి ప్రవర్తన లక్షణాలతో పాటు ఉల్లాసభరితమైన ప్రేమ సున్నిత స్వభావం కలిగి ఉంటాయి. మనిషి చనిపోతే ఆచారాల ప్రకారం దినాలు కర్మలు చేయటం సర్వసాధారణమైన విషయం. ఓ శునకం ప్రమాదంలో చనిపోతే ఆ ఇంటి యజమాని ఆ శునకానికి అంత్యక్రియలు చేసి పంచ దిన కర్మలను నిర్వహించి ఆ శునకం పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామానికి చెందిన చలమయ్య అనే వ్యక్తి తుంగభద్ర డ్యామ్ లో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించే సమయంలో 2022 సంవత్సరంలో ఓ చిన్న చిన్న తెచ్చి పెంచి పోషించాడు. పెరిగి పెద్దదైన శునకానికి జాక్ అని నామకరణం చేశారు. వీరి కుటుంబ పోషణలో జాక్ అనే శునకం ఇంట్లో ఓ కుటుంబ సభ్యుడిగా మారిపోయింది. ఈనెల 11న సంత జుటూరులో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో జాక్ మరణించింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయిపోయి సదరు శునకానికి అంత్యక్రియలు నిర్వహించారు. బుధవారం ఈ శునకానికి శ్రద్ధాంజలి ఘటించి పంచ దిన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కొల్లాపూరదమ్మ జాతరలో పాల్గొన్న వైకాపా శ్రేణులు

**మడకశిర అక్టోబర్ 15:** మడకశిర నియోజకవర్గం గుడిబండ మండల పరిధిలోని కేఎన్ పల్లి గ్రామ దేవత జాతరలో పాల్గొన్న మడకశిర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్ ఎల్ ఈరలకప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, డైనమిక్ లీడర్ జిబి శివకుమార్, అలానే గుడిబండ మేజర్ పంచాయతీ జీబి కరుణాకర్ గౌడ్, వైకాపా గుడిబండ మండల కన్వీనర్ డిఎల్ ఎంజార్ గౌడ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కుంభర నాగెపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ నాగభూషణ్ ఇంటికి వెళ్లడం జరిగినది. అనంతరం వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సత్యనారాయణ ఇంటికి వెళ్లి అతిథి మర్యాద స్వీకరించారు. అలానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఇంటికి కార్యకర్తల పిలుపు మేరకు కే ఎన్ పల్లి గ్రామ దేవత జాతరలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# చెకుముకి సైన్స్ సంబరాలు జయప్రదం చేయండి

## -కాశి నాయన మండలం కార్యదర్శి జీ.వీ. చంద్రశేఖర ఆచారి

**కాశినాయన మండలం అక్టోబర్ 1( పల్లె వెలుగు)** జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలని ఆ సంస్థ మండల కార్యదర్శి జీ.వి .చంద్రశేఖర్ ఆచారి పిలుపునిచ్చారు. బుధవారం నరసాపురం మోడల్ స్కూల్ నందు కళాశాల ప్రిన్సిపల్ సౌజన్య మేడం ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి జి.వి. చంద్రశేఖర ఆచారి మాట్లాడుతూ జేవీవీ ఆధ్వర్యంలో అక్టోబర్ బర్ 18న పాఠశాల స్థాయిలో, నవంబర్ 1న మండల స్థాయిలో, నవంబర్ 23న జిల్లాస్థాయిలో పరీక్షలు ఉంటాయన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులందరూ ఈ పరీక్షల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం బాలిరెడ్డి, చంద్ర, జానకి దేవి, సుస్మిత తదితరులు పాల్గొనడం జరిగింది.



## “నరేంద్ర మోడీ గో బ్యాక్” నినాదాలతో ఎఐవైఎఫ్ నిరసన

### ప్రత్యేక హెూదా, ఉక్కు పరిశ్రమ హామీలను నెరవేర్చని కేంద్రంపై ఏఐవైఎఫ్ ఆగ్రహం




**బద్వేల్, అక్టోబర్ 15 ( పల్లె వెలుగు)** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమ పనులు చేపట్టకుండానే కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి “గో బ్యాక్” అని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.బద్వేలు సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ం రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు.ప్రత్యేక హెూదా, రాయలసీమ ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమ వంటి విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందన్నారు. ఉద్యోగ అవకాశాలు, అభివ ృద్ధి పేరుతో వాగ్దానాలు చేసినా, ఆచరణలో ఏమీ చేయలేదని మండిపడ్డారు.విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని, కార్మిక హక్కులను తుంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ గారు ఆంధ్రప్రదేశ్ యువతకు చేసినది ఏమీ లేదని, అందుకే “గోబ్యాక్ నరేంద్ర మోడీ” అంటూ తమ వ్యతిరేకతను తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వరికుంట్ల శ్రీను, బద్వేలు ఏరియా నాయకులు క ృష?, పట్టణ అధ్యక్షులు మునిరత్నం, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల డయాసిస్ ఆరవ బిషప్‌గా రెవరెండ్ కామనూరి సంతోష్ నియామకం



**కలసపాడు అక్టోబర్ 15 ( పల్లె వెలుగు)** మండల కేంద్రం కలసపాడు గ్రామానికి చెందిన రెవరెండ్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు సిఎస్ఐ నంద్యాల డయాసిస్‌కు ఆరవ బిషప్‌గా నియమితులయ్యారు. వైయస్సార్ కడప జిల్లా నుండి ఈ పీఠానికి ఎన్నికైన తొలి బిషప్‌గా సంతోష్ ప్రసన్నరావు చరిత్ర స ృష్టించారు.బిషప్ సంతోష్, జాస్మిన్ బ్యూలా దంపతులు మరియు డయాసిస్ అధికారులు ం రెవ. మేకల రాజేంద్ర, బైళ్ళ ప్రభుదాస్, రెవ. నందం ఐజక్, రెవ. బండి సామ్యూల్, మూరతోటి స్టీఫెన్, నాగదాసరి ప్రతాప్ ం గురువారం ఉదయం 10 గంటలకు కలసపాడు చేరుకున్నారు. స్థానిక వైయస్సార్ సర్కిల్ నుండి పరిశుద్ధ పేతురు %--% పరిశుద్ధ పౌలు దేవాలయం వరకు, కమిటీ ఆధ్వర్యంలో కందుల రవి చెక్కభజన బ ృందం సహకారంతో ఊరేగింపుగా బిషప్ దంపతులు వెళ్లారు. గ్రామ ప్రజలు, చర్చి సభ్యులు, యువజన సంఘాలు పూలతో, చప్పట్లతో ఘన స్వాగతం పలికారు.తరువాత దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, అనంతరం సన్మాన కార్యక్రమం జరిగింది. బిషప్ సంతోష్ తల్లిదండ్రులు కీ.శే. కామనూరి పురుషోత్తం, కీ.శే. పెద్దిటి పరిపూర?మ్మ ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు. ఆరుగురు సంతానంలో ఐదుగురు కుమార్తెలు కాగా, సంతోష్ ఏకైక కుమారుడు. “దేవుని దయ, తల్లి ప్రార్థనలే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చాయి,” అని బిషప్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ం నూతన బిషప్ సంతోష్ ప్రసన్నరావు నంద్యాల డయాసిస్ విశ్వాస సమాజానికి గొప్ప నాయకుడిగా, మార్గదర్శకుడిగా నిలుస్తారని అభినందించారు. ఆయన నాయకత్వంలో ప్రేమ, శాంతి, నమ్మకం, సేవ అనే విలువలను విశ్వాసులు ఆచరించాలని పిలుపునిచ్చారు. అలాగే చారిత్రాత్మకమైన 138 సంవత్సరాల పరిశుద్ధ పేతురు %--% పరిశుద్ధ పౌలు దేవాలయాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీనరీ చైర్మన్ రెవ. మద్దెల ఆనంద్‌కుమార్, రెవ. సింగమల ఆశీస్ గాబ్రియల్, బత్తుల వినయ్ దాస్, పెద్దిటి సైమన్ సత్యబాబు, కలసపాటి రత్నరాజు, పల్లవోలు కమలాకర్, కారు శకుంతలమ్మ, పబ్బతి ప్రసన్న కుమార్, నాగదాసరి రాహుల్, వరద మేరీ ప్రసన్న కుమారి, మేస సరళ సలోమి, కూరపాటి మేరమ్మ, సింగమల కీర్తికావేరి, పెట్లు వసంత రాజకుమారి, కారు జె. ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూ అక్రమాలపై బద్వేల్ రెవెన్యూ సిబ్బంది కఠిన చర్యలు..




**బద్వేల్, అక్టోబర్ 15 (పల్లె వెలుగు )** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో భూముల అక్రమ ఆక్రమణలపై రెవెన్యూ శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది. గత నెల రోజులుగా నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఏడబ్ల్యూల్యాండ్లను (అసైన్డ్, ప్రభుత్వ భూములను) గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో బద్వేల్ మండలం వీరపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 528–2లో సుమారు 3 ఎకరాల భూమిలో అధికారులు ఈరోజు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. భూ అక్రమాలను అరికట్టేందుకు ముందుగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. గతంలో చోటుచేసుకున్న భూఅక్రమాలను పునరావృతం కాకుండా చూడాలని టిడిపి నియోజకవర్గ నాయకుడు రెవెన్యూ అధికారులకు సూచించినట్టు సమాచారం. ప్రజల భూములపై అక్రమాలు జరగకుండా కట్టడి చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసులు ని కలిసిన కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్



**గూడూరు పల్లెవెలుగు అక్టోబర్ 15** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసులు ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ పూల బొకే ఇచ్చి అభినందనాలు తెలిపారు సందర్భంగా చరణ్ కుమార్ కోడుమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆవేదనలు గురించి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తో చర్చించారు కోడుమూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు ని మరియు కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షులు తిక్కా రెడ్డి ని కోరారు ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటామని అలాగే త్వరలో ఎమ్మెల్యే తో చర్చిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులకుర్తి నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దాం

### టీడీపీ పట్టణ కన్వీనర్ కె. రామాంజనేయులు



**గూడూరు పల్లెవెలుగు అక్టోబర్ 15** ఈ నెల 16వ తేదీన కర్నూలు జిల్లా నన్నూరు టోల్ గేట్ సమీపంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరగబోయే సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్ భారీ బహిరంగ సభను ఘనవిజయవంతం చేయాలని టీడీపీ గూడూరు పట్టణ కన్వీనర్ కె. రామాంజనేయులు పిలుపునిచ్చారు.ముందుగా గూడూరు పట్టణంలో డోర్ టు డోర్, షాప్ టు షాప్ తిరిగి జీఎస్టీకి సంబంధించిన వస్తువులపై వ్యాపారులు మరియు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తరువాత పట్టణ టిడిపి ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి రేపు (గురువారం) జరగబోయే సభ ఏర్పాట్లపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోజుగు స ృజన్, సింగిల్ విండో డైరెక్టర్ రేమాట వెంకటేష్, కౌన్సిలర్లు కోడుమూరు షాషావలి, కుమ్మరి ఎల్లయ్య,మల్లాపు బుడ్డంగలి మాజీ కౌన్సిలర్లు కె. నరసింహులు, పెద్ద చాంద్, అడివేప్ప, తెలుగు యువత టౌన్ అధ్యక్షులు వీర కుమార్, విద్యా కమిటీ చైర్మన్ కర?, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు పుట్టపాశం బాబు, మల్లాపు చిరంజీవి, నాయకులు పైగేరి రవి, ప్రభాకర్, ఇబ్రహీం, అద్దు, సులేమాన్, అబ్దుల్లా, కె. భాస్కర్, కె.శ్రీను,మద్దిలేటి, సుకుమార్ గౌడ్,క్రాంతి గౌడ్,మూలగేరి శేఖర్,రేవుల మద్దిలేటి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## భారత రత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి



**గూడూరు పల్లెవెలుగు అక్టోబర్ 15** భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త, పద్మ భూషణ్, భారత రత్నా అవార్డు గ్రహీత ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ జయంతిని గూడూరు గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారిణి కవిత బాయి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎ.పి.జే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా కవిత బాయి మాట్లాడుతూ భారతమాత ముద్దు బిడ్డ ఎ.పి.జే అబ్దుల్ కలాం ను నేటి యువతరం ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఎదగాలని కోరారు. అబ్దుల్ కలామ్ చెప్పినట్లు గొప్ప కలలు కనలని వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతరం గట్టి క ృషి చేయాలని, దేశానికి తమ కుటుంబాలకు ఉపయోగపడేలా విజయాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గూడూరు గ్రంథాలయ అధికారిణి కవిత బాయి, గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విభజన చట్టంలోని హామీలను వెంటనే అమలు చేయాలి




**గూడూరు పల్లెవెలుగు అక్టోబర్ 15** రాష్ట్రానికి జిల్లాకు నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదని, మోడీ రాష్ట్రానికి ఇచ్చిన విభజన చట్టంలోని హామీలను వెంటనే అమలు చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి.ఈనెల 16న కర్నూల్ జిల్లాకు వస్తున్న నరేంద్ర మోడీ పర్యటనకు నిరసనగా గూడూరులో వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో బస్టాండు సెంటర్లో గో బ్యాక్ నరేంద్ర మోడీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి సిపిఐ నాయకులు బీడీల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి నాయకులు క ృష?, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జె మోహన్, కాంగ్రెస్ నాయకులు బండి రాజులు మాట్లాడుతూ.దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ సుంకాల తగ్గింపు ఘనకార్యం గురించి మాట్లాడేందుకు ఈనెల 16న కర్నూలుకు వస్తున్నారని, జిల్లా అభివ ృద్ధికి ఇటువంటి నిధులు కేటాయించకుండా జిల్లా పర్యటనకు ఏం ముఖంతో వస్తున్నాడని, జీఎస్టీ ని తగ్గించాము సంబరాలు చేసుకోండని నరేంద్ర మోడీ సభ నిర్వహిస్తున్నారు, కేంద్రంలో నరేంద్ర మోడీ మొదటిసారి అధికారంలోకి వచ్చాక ఒకే దేశం ఒకే పన్ను అని చెప్పి 2017 జులై 1 నుండి ఐదు శాతం నుండి 28 శాతం వరకు జీఎస్టీ విధించాలని, 11 సంవత్సరాల కాలంలో జీఎస్టీ రూపంలో 55 లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుండి దోచుకున్నారని, ఈరోజు కేవలం 40 వేల కోట్ల రూపాయలు తగ్గించి గొప్ప ఘనకార్యం చేశానని నరేంద్ర మోడీ చెబుతున్నాడని, ఒకవైపు ట్రంప్ సుంకాలు విధిస్తున్నప్పుడు గానీ, హెచ్ వన్ బి వీసా ఫీజులు పెంపు ప్రకటించినప్పుడు గాని నరేంద్ర మోడీ ట్రంప్ కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదని, దానివల్ల దేశంలోని యువత, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ రంగం తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న మోడీ ఎందుకు మౌనం వహిస్తున్నాడని, రాష్ట్ర విభజన సందర్భంగా మన రాష్ట్రానికి చట్టబద్ధంగా ఇచ్చిన ప్రత్యేక హెూదా, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర లకు అభివ ృద్ధి ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రాజధాని నిర్మాణం, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి పూనుకోకపోగా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మొండిగా అమలు చేస్తున్నాడని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించకుండా నరేంద్ర మోడీ మాటల గారెలు చేస్తూ మళ్ళీ జీఎస్టీ తగ్గింది సంబరాలు చేసుకోండి అని ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికి వస్తున్నాడని, ఇలాంటి పర్యటనల వల్ల ప్రజాధనం దుర్వినియోగం తప్ప ప్రజలకు జరిగే మేలు ఏమీ లేదని, అందుకోసమే మన ప్రాంతానికి ఏమాత్రం ప్రయోజనం లేని ప్రధాని ప్రధాని పర్యటనను ప్రజలందరూ వ్యతిరేకించాలని, ఇప్పటికైనా నరేంద్ర మోడీ విభజన చట్టంలోని హామీలను అమలు చేసి, కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి జిల్లా అభివ ృద్ధికి సహకరించాలని లేనిపక్షంలో వామపక్ష పార్టీల ద్వారా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు,కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, ఆటో హమాలీ కార్మికులు రాముడు, మత్తయ్య, ఓబులేసు, బాలు, ఏసు, విశ్వనాథ్, సోమన్న, నరసింహ, మంగళ సుధాకర్, మద్దిలేటి, మధు, దేవదానం, తదితర కార్మికులు పాల్గొన్నారు,

## కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**చిత్తూరు జిల్లా బ్యూరో,( కుప్పం, అక్టోబర్ 15:** కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో మిసైల్ మాన్, భారత మాజీ రాష్ట్రపతి, ప్రజల ప్రియ నాయకుడు డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని కళాశాల చైర్మన్ డాక్టర్ బి.సి నాగరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ నాగరాజ్ మాట్లాడుతూ...విద్యార్థులు డా. కలాం జీవితంను ఆదర్శవంతంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శాస్త్రవేత్తలుగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి.సి. నాగరాజ్, ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. భాస్కరన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. మాధవన్, గంగాధర్, వివిధ విభాగాల విభాగాధిపతులు, పి ఆర్వో ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విధ్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఎన్ఎండి ఫిరోజ్.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు (అక్టోబరు 16, గురువారం) ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా కర్నూలు నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోని రాగ మయూరి వెంచర్ లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి లు , వార్డు ఇంచార్జి లు మరియు ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో పత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల టిడిపి రాష్ట్ర పరిశీలకులు ఆలం నర్సం నాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు హాజరవుతున్న ఈ సభకు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా, నంద్యాల నియోజకవర్గం నుండి సభకు తరలివెళ్లే ఏర్పాట్ల గురించి, ఇతర అంశాల గురించి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్ లకు వారు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సభకు సంబంధించిన స్టిక్కర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కౌన్సిలర్లు కండే శ్యాం సుందర్ లాల్, శ్రీదేవి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయ గౌరీ, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితరులు పాల్గొన్నారు.




## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

### ఆరోగ్య శాఖ అధికారి హెచ్చరిక




**బద్వేల్, అక్టోబర్ 15 ( పల్లె వెలుగ)** లింగ నిర్ధారణ చేయించడం చట్టరీత్యా నేరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి. వెంగయ్య తెలిపారు. మండలంలోని అనంతరాజపురం గ్రామంలో బుధవారం విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం, గ్లోబల్ హ్యాండ్‌వాష్ డే సందర్భంగా సిఆర్పి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సిహెచ్ఓ శిరీష వ్యక్తి స్ప ృహ కోల్పోతే ఎలాంటి ప్రథమ చికిత్స ఇవ్వాలో డెమోన్స్ట్రేషన్ ద్వారా వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులతో అంకితభావంతో సేవ చేయాలనే ప్రమాణం చేయించారు.హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య మాట్లాడుతూ, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాల్సిందిగా తల్లిదండ్రులను కోరారు. హెల్త్ అసిస్టెంట్లు జనార్దన్ రావు, శ్రీరామయ్య మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా దోమల పెరుగుదలని అరికట్టవచ్చన్నారు. లార్వా నిర్మూలనలో భాగంగా ఇంటింటి సర్వేలు చేస్తూ, అబేట్, బ్లీచింగ్ పౌడి చల్లడం, నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాల విద్యార్థుల భోజనాలను పరిశీలించి, శుభ్రతపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రామ్మోహన్, మౌనిక, లక్ష్మీనారాయణమ్మ, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గోడ కూలి రెండు ఎద్దులు మృతి





**హెూళగుంద. పల్లె వెలుగు అక్టోబర్ 15**మండలంలోని వందవాగిలి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం గోడ కూలిన ప్రమాదంలో రెండు ఎద్దులు మృతిచెందాయి. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా వున్నాయి. వందవాగిలి గ్రామానికి చెందిన బండూరి ఉరుకుందప్ప అనే రైతు రెండు ఎద్దులతో కూలి చేస్తూ జీవనం సాగించేవాడు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి గోడ శిథిలావస్థకు చెందింది. బుధవారం ఆ గోడకు రెండు ఎద్దులను కట్టేశారు. ఆ ఎద్దులకు మేత వెయ్యటానికి ఉరుకుందప్ప భార్య ఎద్దుల దగ్గరికి వెళ్లి నీళ్లు తాపీ మేతవేస్తుండగా ఒక్కసారిగా గోడ కూలి రెండు ఎద్దుల అక్కడికక్కడే మ ృతి చెందాయని ఆమె తెలిపింది. ప్రమాదవశాత్తు ఆమె ప్రాణాలతో బయటపడిందని స్థానికులు తెలిపారు. ఉరుకుందప్పకు దాదాపుగా రెండు లక్షల రూపాయలు నష్టం జరిగిందని స్థానికులు తెలిపారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు తెలిపారు.

## గ్లోబల్ హ్యాండ్ వాష్ డేను పాటించిన పోరుమామిళ్ల మేజర్ పంచాయితీ సర్పంచ్ సుధాకర్ నాయుడు



**పోరుమామిళ్ల, అక్టోబర్ 15 ( పల్లె వెలుగు)** పోరుమామిళ్ల పట్టణంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా స్థానిక పంచాయితీ కార్యాలయంలో ని అంగన్వాడీ కేంద్రంలో చేతులు శుభ్రపరచుకొను విషయమై పిల్లలకు అవగాహనా కార్యక్రమంలో పోరుమామిల్ల మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గారు మాట్లాడుతూ చేతులు శుభ్రపరచడం ద్వారా అన్ని వ్యాధులకు దూరంగా ఉంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.సి.ఓబులేసు గారు, సచివాలయ ఏ.ఎన్.ఎం పోరుమామిలళ్ల సచివాలయం-3 సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

# 4వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కార్యక్రమం





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 15**ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు పట్టణంలోని 4వ వార్డులో రచ్చబండ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని 4వ వార్డు ఇంచార్జ్ కనికే నాగేంద్ర సమన్వయం చేయగా, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కార మార్గాలను కనుగొనడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. ప్రజలతో నేరుగా మాట్లాడిన నాయకులు, వారి సమస్యలను శ్రద్ధగా విని, కూటమి టీడీపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి పరిష్కారం అయ్యేవిధంగా ప్రజల పక్షాన పోరాటాలు చేయడానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. "ప్రజా స్వరం" ఉద్యమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర?యానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం పార్టీ ఎప్పటికీ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజలతో, ప్రజల కోసం పనిచేస్తూ సంక్షేమ పాలనకు ప్రతీకగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రతి కుటుంబం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే మా పార్టీ ధ్యేయం" అని తెలిపారు. అదే సమయంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, "వైద్యరంగం ప్రైవేటీకరణ వంటి ప్రజా వ్యతిరేక నిర?యాలు పేదల ఆరోగ్య హక్కులను హరించే ప్రయత్నం" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలోని 4వ వార్డులో జరిగిన ఈ రచ్చబండ కార్యక్రమం, ప్రజల ఉత్సాహం నాయకుల నిబద్ధ, వైఎస్ జగన్ సంక్షేమ పాలనపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచేలా నిలిచింది.

ఈ కార్యక్రమంలో జెరుబండి రఘువీర, గోవిందరాజులు, రామలింగ, శంకర్, యుసూఫ్, హుస్సేన్, నరేష్, రామచంద్ర, రంగన్న, జక్కఉల్లా, సౌజన్య లత, ఈశ్వర్, శ్రీధర్, అనిల్ కుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్. యండి. షరీఫ్, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్, సోషల్ మీడియా సభ్యులకు జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్చీకోసం.. కుమ్ములాట..!

## రాజంపేట ఏబీ చంద్రారెడ్డి గార్డెన్స్ లో అలజడి
## తెలుగు తమ్ముళ్లు బాహా బాహి
## రెండు వర్గాలలో తలెత్తిన విభేదాలు
## రాజంపేట ఇంచార్జికి చేదు అనుభవం

**ఒంటిమిట్ట అక్టోబర్ 15 పల్లెవెలుగు ప్రతినిధి**: నిన్నమొన్నటి వరకు నియోజకవర్గం ఇంచార్జి కోసం రగడ.. నువ్వా నేనా అంటూ పోటీపడి అధిష్టానం దగ్గర మెప్పు పొందడం కోసం నానా హంగామా సృష్టించారు.. ఎవరికి వారు రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లి, వీరబల్లి, రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలలో తిరిగి తమ అనుచరులతో మంతనాలు జరిపి ఇంచార్జి పదవి దక్కించుకోవడం కోసం నానా తంటాలు పడ్డారు. ఈ నేపథ్యంలో ఆరు మండలాలలోని తెదేపా నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారు పార్టీ కార్యకలాపాలు సాగిస్తూ వచ్చారు. ఎట్టకేలకు బలం నిరూపించుకొని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా జగన్మోహన్ రాజు నియమించబడి పార్టీ కార్యకలాపాలు తాను ముందుండి సాగిస్తున్నారు. అధిష్టానం మాట కాదనలేక నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు మౌనం వహించి అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. రాజంపేట తెదేపా నియోజకవర్గం ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షపదవి నియామకం జరిపేందుకు ఇంచార్జి జగన్మోహన్ రాజు మరియు ఎన్నికల అబ్జర్వ్ చిట్టి బాబు పోటీ నిర్వహించారు. ఒంటిమిట్ట మండలం పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక చేయు విషయంలో గందరగోళం నెలకొంది. నువ్వా నేనా అన్నట్లు నాయకులు పోటీపడ్డారు. ఒక దశలో రెండు వర్గాలకు చెందిన నాయకులు బాహా బాహికి దిగారు. కుర్చీకోసం ఒకరినొకరు జగన్మోహన్ రాజు సమక్షంలో కొట్టుకొన్నారు. రెండు వర్గాల నాయకులు ప్రవర్తన శైలి జగన్మోహన్ రాజుకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. ఇలా జరగడం వల్ల పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం జరుగుతుందని తెదేపా విశ్లేషకులు ఆందోళన చెందుతున్నారు.

# ప్రధాని మోదీ సభను విజయవంతం చేయండి

## కర్నూలు ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవితేజ పిలుపు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు, అక్టోబర్ 16వ తేదీన, కర్నూలులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కర్నూలు ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవితేజ ప్రజలకు పిలుపునిచ్చారు. కర్నూలు నగర శివారులోని ఓర్వకల్లు మండలం, నన్నూరు టోల్‌ప్లాజా సమీపంలో 'సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్' పేరుతో ఈ సభ జరగనుంది. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థకు జీఎస్టీ (వస్తు సేవల పన్ను) ద్వారా కలిగిన ప్రయోజనాలను ప్రజలు ఈ సభ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. 'ఒకే దేశం – ఒకే పన్ను' విధానం వల్ల పారదర్శకత పెరిగి, ప్రజలకు 'సూపర్ సేవింగ్స్' ప్రయోజనాలు ఎలా చేకూరుతున్నాయో ప్రధాని వివరించనున్నారు.

**హాజరయ్యే ప్రజలకు ఏర్పాట్లు:** సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని రవితేజ తెలిపారు. "కార్యక్రమంలో పాల్గొనే ప్రజలందరికీ ప్రభుత్వమే అన్నం మరియు వాటర్ బాటిల్ వసతిని ఏర్పాటు చేసింది. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, భోజన వసతిని వినియోగించుకోవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.

ప్రజలు, వ్యాపారులు, యువత ఈ ముఖ్యమైన సభకు భారీగా తరలివచ్చి, విజయవంతం చేయాల్సిందిగా రవితేజ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో, జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పూర్తి చేసింది. ఈ కార్యక్రమంలో మధుసూదన్, శివలింగం, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్మశాన వాటికపై స్పందించిన ఈఓ అశ్విని కుమార్.

## ముళ్ళ పొదలు తొలగిస్తాం - అభివృద్ధికి నివేదిక పంపిస్తాం.



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటిక పట్ల శిరివెళ్ళ మేజర్ గ్రామపంచాయతీ ఈఓ అశ్వినీ కుమార్ స్పందించారు. స్మశాన వాటికలో నెలకొన్న ముళ్ల పోదలను త్వరలో తొలగిస్తామని అన్నారు. హిందూ స్మశాన వాటిక అభివృద్ధి ఇతర మౌలిక వసతుల కల్పనపై ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ నివేదిక పంపిస్తామని ఈఓ అశ్విని కుమార్ తెలియజేశారు.ప్రభుత్వ నివేదిక అనుమతులు మరియు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాలు వెలువడిన వెంటనే స్మశాన వాటికలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ గత ఏడాది స్మశాన వాటికలో నెలకొన్న అపరిశుభ్రతను తొలగించామని తిరిగి కంప చెట్లు పెరిగి పెద్దవి అయినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ప్రభంజనంలా కోటి సంతకాల సేకరణ



**గూడూరు పల్లెవెలుగు అక్టోబర్ 15** గూడురు మండలంలో సంతకాల సేకరణను ప్రారంభించిన వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం గూడూరు మండలం పరిధిలోని కే నాగలాపురం, పెంచికల పాడు గ్రామాలలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యులు, మాజీ కుడా చైర్మన్ కోడుమూరు నియోజవర్గం సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ప్రారంభించారు. అనంతరం గ్రామ కమిటీలు, గ్రామ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ.రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ హయాంలో మంజూరైన 17 మెడికల్ కళాశాలల్లో ఏడు నిర్మాణాలు పూర్తికాగా, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు వైద్య కళాశాల అనువుగా ఉండేలా, సూపర్ స్పెషాలటీ ఆస్పత్రి నిర్మాణాల ద్వారా మెరుగైన వైద్య సేవలందించేలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. వీటిని కూటమి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ సంతకాలు సేకరిస్తున్నట్లు చెప్పారు.మండలంలో సంతకాల సేకరణ ఉద్యమంలా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడూరు మండల కన్వీనర్ రామాంజనేయులు, కోడుమూరు నియోజవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు మైల జ్యోతి, జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి నరసింహారెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి , జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి మధుసూదన్, నాగలాపురం మాజీ సుంకులమ్మ దేవాలయ చైర్మన్ ఉమామహేశ్వరమ్మ, మాజీ ఎంపీటీసీ బజారీ, గూడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, సుందరం, సురేష్, అనిల్, బి భాస్కర్, శ్రీను, మౌలాలి, మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపు పైనే ధ్యాస..

## ఆదాయం వస్తున్నా అభివృద్ధి సున్నా



**శిరివెళ్ళ:–** భక్తుల నమ్మకాన్ని ప్రభుత్వ ఆదాయ వనరుగా మార్చుకున్న దేవదాయ శాఖ అధికారులు ఆలయ అభివృద్ధి వైపు మాత్రం ఆలోచించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. క్రమం తప్పకుండా హుండీ లెక్కింపు పై ఉన్న ధ్యాస ఆలయ కనీస మౌలిక వసతులు మరిచారా అన్న ధోరణిలో సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అధికారులు అవలంబిస్తున్నారని భక్తులు విమర్శిస్తున్నారు. సర్వ నరసింహ స్వామి ప్రధాన హుండీ మరియు దిగువన రహదారి ప్రక్కన ఉన్నటువంటి చిన్న హుండీ ల ద్వార లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ అభివృద్ధి పనులు చేయాలన్న ఆలోచనలో ఆలయ అధికారులు ఉన్నారా లేరా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. లక్షలాది రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట స్వాతి నక్షత్ర వేడుకలు స్వామి వారి పౌర?మి కళ్యాణ వేడుకలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం లేదని ఆలయ అధికారులను విమర్శించారు బనగానపల్లె డివిజన్ ఆలయ ఇన్స్పెక్టర్ క్రమం తప్పకుండా హుండీ లెక్కింపుకు హాజరు అవుతున్నారని ఆలయానికి సంబంధించిన అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్న ధ్యాస లేదని పలువురు పేర్కొంటున్నారు. నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి పక్కన నల్లమల అడవిలో వెలసిన సర్వ నరసింహస్వామి ఆలయం ద్వారా వస్తున్న ఆదాయం గుడి అభివృద్ధికి ఖర్చు చేయాలని భక్తులు సూచిస్తున్నారు.

# జర్నలిస్టులపై వివక్ష తగదు:

# రైల్వే పాస్‌లు అమలు చేయాలి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి జర్నలిస్టులు వివక్షకు గురవుతున్నారని, ఈ వైఖరి కేంద్రానికి తగదని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యూజేఎఫ్) వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులు నీలం సత్యనారాయణ, కార్యదర్శి బి.చిన్న రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ నెల 16న ప్రధాని మోదీ కర్నూలు పర్యటన సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమంపై మాట్లాడాలని యూజేఎఫ్ డిమాండ్ చేసింది. కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించిన చట్టాల్లో జర్నలిస్టుల హక్కులను హరించడం దుర్మార్గం అన్నారు. ముఖ్యంగా, కరోనా ప్రారంభంలో నిలిపివేసిన రైల్వే పాస్‌లను ఇప్పటివరకు అమలు చేయకపోవడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కార్డులు బస్, రైల్వే పాస్‌లకు తప్ప, ఎలాంటి సంక్షేమ పథకాలకు ఉపయోగపడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే పాస్‌లు లేకపోవడంతో జర్నలిస్టులు ప్రయాణ చార్జీలు భరించలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. ప్రధాని హోదాలో మోదీ కర్నూలు పర్యటనలో ఉన్నందున, కార్మిక చట్టాల కోడ్‌లలో జర్నలిస్టుల హక్కుల గురించి, రైల్వే పాస్‌ల అమలు గురించి పూర్తి వివరణ ఇవ్వాలని యూజేఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక



**శిరివెళ్ళ : పల్లె వెలుగు**–మండల పరిధిలోని ఎర్రగుంట్ల జిటిఆర్‌ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు చదువుతున్న కే మోక్షజ్ఞ చౌదరి అండర్–19 బేస్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి, ఉమ్మడి జిల్లా కర్నూలులో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థి తన క్రీడా నైపుణ్యంతో ముందంజలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం గర్వకారణంగా ఉంది, ఇలాంటి ప్రతిభావంతులు క్రీడారంగంలో ముందుకు రావడం ఎంతో ఆనందదాయకం, క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తాయి, ఈ విద్యార్థి రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం ఈ సందర్భంగా విద్యార్థి కే.మోక్షజ్ఞ చౌదరిని కళాశాల ప్రిన్సిపల్ డి. శ్రీనివాసులు, లెక్చరర్లు అంజయ్య చౌదరి, గోవిందస్వామి నాయక్,పి.బాలచంద్రుడు, బాలరాజు, విక్టర్ తదితరులు అభినందించారు



# పట్టాలు పంపిణీ స్థలం ,ముళ్ల కంపు తొలగింపు

## మండల అధ్యక్షులు ఖాసీం వలి,



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 15** నందవరం మండల పరిధిలోని పేట గ్రామంలో పేదలకు పట్టాల పంపిణీ కొరకు ఎమ్మెల్యే బివిజయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మండల కన్వీనర్ ఖాసీం వలి,సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్,గ్రామ నాయకులు ఉదయ్ కుమార్ గౌడ్,శివన్న ల ఆధ్వర్యంలో మేరకు 10 ఎకరాలలో జేసిబితో ముళ్ల కంపును తొలగించి భూమి చదును చేయుట కొరకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో తెలుగుదేశం పార్టీ అధికారం లోపట్టాలు పంపిణీ కి స్థలం సేకరిస్తే గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మళ్ళీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదలకు మూడు సెంట్లు స్థలం ఇస్తుందని అందులో భాగంగా పేట గ్రామంలో పట్టాలు పంపిణీ కి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సోమశేఖర్, వీరేష్ గౌడు, పేట గ్రామ అధ్యక్షులు సామెల్, కనకవీడుగ్రామ అధ్యక్షులు డబ్బా, గిరిని ఉరుకుందు ,ఈరన్న పురుషోత్తం వెంకటేష్ రాము నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి

## ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి దాదాపుగా 5 వేల మంది బిజెపి కార్యకర్తలు,

## బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 15** కర్నూలులో అక్టోబర్ 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని నందవరం బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం నందవరం బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చాయని, ఇవి మోదీ ఆలోచనలకు ప్రతిబింబమని కొనియాడారు. ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం జీఎస్టీ సవరణలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. మోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నందవరం మండలం నుంచి సుమారు 5 వేల మంది కార్యకర్తలు, ప్రజలు ఈ సభకు తరలివెళు న్నట్లు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ సభకు పెద్ద ఎత్తున హాజరై ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని గురురాజు దేశాయ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడు, బిజెపి వాల్మికి నాయకులు తోట పాండు, బిజెపి నాయకులు కె శివ, డానియల్, మైనారిటి నాయకులు సుభాన్, కాసిం, గని, నాగలదిన్నె బిజెపి నాయకులు దస్తగిరి, కాలనీ స్కూలు చైర్మన్ పి శివ, నందవరం బిజెపి నాయకులు టీవి మెకానిక్ శ్రీనివాసులు, సొషల్ మీడియ దండు వీరేష్, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు ,



# గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ

**విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన వసతి కల్పిస్తున్నాం**

**అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్లు 3 నుంచి 10 కి పెంచాం**

**విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి**

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు కర్నూలు జిల్లా చిన్నటేకూరులోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, అంబేద్కర్ గురుకులాల కార్యదర్శి వి. ప్రసన్న వెంకటేష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా తిరిగి పరిసరాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. ....గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన వసతి కల్పిస్తున్నాం. అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్లు 3 నుంచి 10 కి పెంచాం. రూ. 143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేపట్టాం. అనారోగ్యానికి గురైన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆసుపత్రుల్లో చేర్చి మెరుగైన వైద్యం అందిస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉమ్మడి జిల్లాకు ఒక ప్రత్యేక వైద్యాధికారిని నియమించాం.విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి.విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ప్రధాని మోదీ పర్యటన ను విజయవంతం చేద్దాం

**బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్**



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 15** నందవరం సూపర్ జీఎస్టీ సూపర్ సక్సెస్ కార్యక్రమంలో భాగంగా కర్నూల్ జిల్లా కు వస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ను తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, పొదుపు మహిళలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ భార్గవ్ యాదవ్ పిలుపునిచ్చారు.బుధవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ వలన పేద,మధ్య తరగతి ప్రజలకు అధిక లబ్ది చేకూరుతుందని కేంద్రం ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన పేద ప్రజలకు ఉపయోగకరంగానే ఉంటుందని సూపర్ జీఎస్టీ ని సూపర్ సక్సెస్ చేసి చరిత్రలో నిలిచేలా భారీ ఎత్తున పాల్గొన్న మోదీ సభను విజయవంతం చేయాలని కోరారు.

## గ్రంథాలయానికి 40 వేల రూపాయల పుస్తకాలు అందించిన నరహరి



**భూపాలపల్లి అక్టోబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి తన తల్లిదండ్రులు దివంగత గుండు రాధ,రామలక్ష్మన్ జ్ఞాపకార్థం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు గౌడు కు రూ 40 వేల రూపాయల విలువగల పుస్తకాలను అందించి ఔదార్యం చాటుకున్న భూపాలపల్లి రూరల్ మండలం కమలాపురం గ్రామానికి చెందిన పూజిత,నరహరి దంపతులు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో పుట్టినరోజు చనిపోయిన రోజుల పేరుతో ఎన్నో డబ్బులు వ ృధా చేస్తున్నారని,ఏదైనా ఒక మంచి పని చేయాలని ఉద్దేశంతో విజ్ఞానాన్ని అందించడానికి పుస్తకాలను గ్రంథాలయానికి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ పిసిసి మెంబర్ చల్లూరు మధు ఏఐటీయుసి నాయకుడు రమేష్ బాలగొని రమేష్ మంతెన సమ్మయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ – సూపర్ సక్సెస్ సభను జయప్రదం చేద్దాం

**ప్రధాని నరేంద్ర మోదీ కి ఘన స్వాగతం పలుకుదాం**

**కూటమి నేతల పిలుపుతో టీడీపీ , జనసేన , బీజేపీ కార్యకర్తల సమన్వయ కృషి**

**సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభలో ప్రజలతో కూటమి శక్తి ప్రదర్శన**

**సూపర్ జీఎస్టీ - సూపర్ సక్సెస్ సభ మనందరి గర్వకారణం అవ్వాలి**

**కర్నూలులో ప్రజల గళం కూటమి శక్తిగా మారాలి**

**శిరివెళ్ళ టీడీపీ ముస్లిం మైనారిటీ నేత బి.సి ఫిదా హుస్సేన్**

**శిరివెళ్ళ : పల్లె వెలుగు** కర్నూలు జిల్లా కేంద్రంలో రేపు జరగనున్న సూపర్ జీఎస్టీ %--% సూపర్ సక్సెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని శిరివెళ్ళ టీడీపీ ముస్లిం మైనారిటీ నేత బి.సి. ఫిదా హుస్సేన్ పిలుపునిచ్చారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా కర్నూలుకు విచ్చేయనున్న సందర్భంలో , ఈ సభకు భారీ జనసందోహం హామీగా మారాలని ఆయన పేర్కొన్నారు.శిరివెళ్ళ మేజర్ పంచాయితీ నుండి ప్రజలు , ముఖ్యంగా యువత , మహిళలు , వ్యాపార వర్గాలు , రైతులు భారీ సంఖ్యలో కర్నూలు వైపు తరలివెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. సూపర్ జీఎస్టీ %--% సూపర్ సేవింగ్స్ సభ రాష్ట్ర ఆర్థికాభివ ృద్ధి , పారదర్శక పాలన , ప్రజల సంక్షేమ దిశగా కూటమి తీసుకుంటున్న సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని ఫిదా హుస్సేన్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ , ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ , మరియు నియోజకవర్గ టీడీపీ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు ల పిలుపు మేరకు ఈ సభ విజయవంతం కావాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభలో టీడీపీ , జనసేన , బీజేపీ నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో పాల్గొనాలన్నారు.ప్రజల్లో అభివ ృద్ధి పట్ల నమ్మకాన్ని పెంపొందించే వేదికగా దీనిని మలచాలని ఫిదా హుస్సేన్ అభిలషించారు.ఈ సందర్భంగా ఫిదా హుస్సేన్ మాట్లాడుతూ... ప్రధాని మోదీ దేశ అభివ ృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.పీఎం పర్యటన మన రాష్ట్రానికి కొత్త ఉత్సాహం తెస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందనే సంకేతం ఈ సభ ద్వారా వెలువడాలన్నారు.అందుకే ప్రతి గ్రామం , ప్రతి కుటుంబం ఈ సభలో భాగస్వామ్యమవ్వాలి అని అన్నారు.ఇప్పటికే ఆళ్ళగడ్డ నియోజకవర్గం మొత్తం సభకు వెళ్లేందుకు తమ పార్టీ నాయకులు , కార్యకర్తలు గ్రామస్థాయిలో ఏర్పాట్లు ముమ్మరం చేశారన్నారు.ప్రైవేట్ , ప్రభుత్వ బస్సుల ఏర్పాట్లు , వాలంటీర్ల నియామకం , యువజన సమన్వయం మొదలైన అంశాల్లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ప్రజల ఆకాంక్షలు , అభివ ృద్ధి దిశగా కూటమి తీసుకెళ్తున్న ఈ నూతన మార్గదర్శకం ప్రజా సంకల్పానికి ప్రతిరూపంగా నిలుస్తుందని ఫిదా హుస్సేన్ విశ్వాసం వ్యక్తం చేశారు. అంతా ఒక్క మనసుతో , ఒక్క లక్ష్యంతో ముందుకు సాగితే కర్నూలు సభ చరిత్రలో నిలిచేలా విజయం సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.



# పెరుగు అన్నం మీకు పురుగుల అన్నం మాక...?

**కల్వకుర్తి నగరంలోని గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో ఏబీవీపీ ఆందోళన**

**ప్రభుత్వాలు మారుతున్న విద్యార్థుల బ్రతుకులు మారడం లేదు - నగర కార్యదర్శి వంశీ గౌడ్**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 15, ( పల్లె వెలుగు ) :**

కల్వకుర్తి నగరంలోని గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆందోళన. గత కొన్ని రోజులుగా సరైన భోజనం లేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు బుధవారం ఉదయం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ విద్యార్థులతో పాటు ధర్నా నిర్వహించి విద్యార్థుల సమస్యలపై గళం విప్పడం జరిగింది అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి నగర కార్యదర్శి వంశీ గౌడ్ మాట్లాడుతూ" ప్రభుత్వాలు మారుతున్న విద్యార్థుల బ్రతుకులు మారడం లేదు కల్వకుర్తి నగరంలోని గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో గత కొన్ని రోజులుగా విద్యార్థులకు సరైన భోజన వసతులు లేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు విద్యార్థులకు సరైన భోజనం లేకపోవడానికి కారణం అధికారుల నిర్లక్ష్యమే రోజు పని చేసే వర్కర్లు సమ్మెలో ఉన్నారని విద్యార్థులను ఇబ్బందికి గురిచేయడం సరికాదు విద్యార్థులకు సత్వర న్యాయం చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు ఆ తర్వాత ఉన్నతాధికారులు వచ్చి హామీ ఇవ్వడంతో ధర్నాన్ని విరమించడం జరిగింది

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్ నగర సంయుక్త కార్యదర్శి హారికృష? , అరబిందో, శివరాం సిద్ధార్థ, తేజ, వీర మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

## అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్**

**జిల్లా సమితి సభ్యులు సోమేశ్ రెడ్డి**




**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 15** నందవరంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అక్టోబర్ 16న కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయలేని మరియు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయని కారణంగా ఆంధ్ర ప్రదేశ్ కర్నూలు రావడానికి మీకు అర్హత లేదని అందుకు నిరసనగా నిరసన ధర్నా మోడీ గో బ్యాక్కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ జిల్లా సమితి సభ్యులు సోమేశ్వర్ రెడ్డి మండల కార్యదర్శి గిడ్డయ్యలు మాట్లాడుతూ మూడవసారి ప్రధానమంత్రి పదవి చేపట్టిన ఆంధ్రప్రదేశ్కు న్యాయం చేయలేదని విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకొని పోయి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేక కొత్త పరిశ్రమలు తీసుకురాక జీఎస్టీ పేరుతో మేము అభివ ృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని వారు విమర్శించారు అభివ ృద్ధిని చేయలేక లౌకికవాదాన్ని ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తూ కార్పొరేటర్ శక్తులకు కొమ్ము కాస్తూ రైతులను కార్మికులను విస్మరించిన మీకు భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్తారని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో రామలింగడు దేవరాజ్ నబి తిప్పన్న రమేష్ వీరేష్ భీమన్న నరసయ్య మినల్లా తదితరులు పాల్గొన్నారు

## మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ నీ వైయస్సార్ నాయకులు పరామర్శించారు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 15** చికిత్స పొంది విశ్రాంతిలో ఉండగా, ఎమ్మిగనూరు నియోజకవర్గ స్థాయి నాయకులు కేఆర్. మురహరి రెడ్డి స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించారు. గాయపడ్డ విషయం తెలుసుకుని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని, శివారెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్ వైయస్ఆర్ కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కామర్ది నాగేశప్ప , పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు బి. బజారి రెడ్డి , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎన్ఎండి. షరీఫ్ , సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్ , సోషల్ మీడియా సభ్యుడు జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిపోతున్న విద్యార్థులను పాఠశాల సిబ్బందికి అప్పగింత



**మహానంది, పల్లె వెలుగు** నంద్యాల విశ్వనగర్ లోని ప్రగతి విద్యామందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతు పారిపోయి వచ్చిన ఇద్దరు విద్యార్థులను గాజులపల్లె గ్రామస్తులు సురక్షితంగా పాఠశాల సిబ్బందికి అప్పగించారు. బుధవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నంద్యాల పట్టణం నూనెపల్లెలో విజయవాడకు వెళ్లుతున్న ఓ బోలేరో వాహనంలో ఎక్కి ఇద్దరు విద్యార్థులు కూర్చున్నారు. మహానంది మండలం గోపవరంమెట్ట సమీపంలో డ్రైవర్ గమనించి, వారిని డ్రైవర్ పక్కన సీటులో పక్కన కూర్చో పెట్టుకుని మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని మెట్ట వద్ద ఓ దుకాణం దారునికి ఈ ఇద్దరు విద్యార్థులను అప్పగించి వెళ్లిపోయారు. వారు ఆ విద్యార్థి వద్ద ఉన్న ఐడి కార్డు ద్వారా వివరాలు తెలుసుకొని పాఠశాల యాజమాన్యంకు చరవాణి ద్వారా సమాచారం అందజేశారు. పాఠశాల యాజమాన్యం వేకువఝామున 4 గంటలకు గాజుల పల్లెకు చేరుకొని, ఆ విద్యార్థులను తీసుకొని ఎవరికి తెలపకండి అని వెళ్ళిపోయారు. అర్ధరాత్రి వేళల్లో విద్యార్థులకు ఏమీ కాకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని గ్రామస్తులు తెలిపారు. ఒకవేళ ఏదైనా అనుకోని ఘటన జరిగి ఉంటే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వీడి విద్యార్థుల మీద దృష్టి సారించాలని చర్చించుకుంటున్నారు.

## కర్నూలు సభకు ఎమ్మిగనూరు నుంచి 25 వేల మంది

**సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాయలసీమ అభివృద్ధి**

**టిడిపి కోశాధికారి విజయలక్ష్మి**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 15** కర్నూలులో రేపు జరగనున్న జి.ఎస్.టి. (%+ూ%) సభకు ఎమ్మిగనూరు నుంచి భారీగా జన సమీకరణ జరుగుతున్నట్లు తెలుగుదేశం పార్టీ పట్టణ కోశాధికారి విజయలక్ష్మి ప్రకటించారు. ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి నేత ృత్వంలో సుమారు 25,000 మంది ఈ సభకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ 25 వేల మందిలో మహిళలే ఎక్కువగా ఉన్నారని విజయలక్ష్మి తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు తమకు మేలు చేస్తున్నందున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ మద్దతును తెలపడానికి మహిళలు తరలివస్తున్నారని ఆమె పేర్కొన్నారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమను అభివ ృద్ధి చేయాలనే సంకల్పంతోనే ఈ ప్రాంతంలో సభను ఏర్పాటు చేశారని ఆమె అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అలాగే, కర్నూలు జిల్లాకు హైకోర్టు బెంచ్ కూడా రాబోతుందని వెల్లడించారు. పథకాలు, అభివ ృద్ధి, పరిశ్రమలు, పెట్టుబడులతో రాష్ట్ర పాలన సూపర్ హిట్గా నడుస్తోందని విజయలక్ష్మి అన్నారు. రాబోయే 40 ఏళ్ల వరకు తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.



# ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**భూపాలపల్లి అక్టోబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్.కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయం నుండి వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా? రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోనే ఈ వానాకాలంలో అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్ సాధించిందని,అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపద్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు.ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను ద ృష్టిలో పెట్టుకోవాలని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతి పై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు సత్వరమే నమోదు చేయాలని తెలిపారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు చేస్తామని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూధాన్యం కొనుగోళ్లలో వ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ అగ్రభాగంలో ఉందని స్పష్టం చేశారు.ఇది రైతుపక్ష పాత ప్రభుత్వమని,రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా ఆయా జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరఆ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని తెలిపారు.గడిచిన యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సమన్వయంతో సతాలీతలు సాధించామని, అధిక దిగుబడి ద ృష్ట ఈ వానాకాలం కొనుగోళ్లలోనూ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సత్వరం తనను, పౌరసరఫరాల కమిషనర్ ను సంప్రదించాలని అన్నారు. తాము 24 గంటలు అందుబాటులో ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.రాష్ట్ర సరిహద్దుల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.కొనుగోలు పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు లక్షల మంది రైతుల జీవన ప్రమాణాలు ముడిపడి ఉన్న అంశం అని కొనుగోలు ప్రక ృతిలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా సక్రమంగా కొనుగోలు జరిగేలా పర్యవేక్షణ నేను సూచించారు.

**వీడియో కానారేన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, సహకార, డిఆర్డిఓ మార్కెటింగ్, వ్యవసాయ,తూనికలు కొలతలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ధ్యానం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చాలా కీలకమని తెలిపారు.కొనుగోలు కేంద్రాల ప్రారంభించడానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు.నవంబర్ మొదటివారం నుంచి మన జిల్లాలో కొనుగోలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్న ద ృష్ట్యా ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైన పరికరాలు కొరకు ముందుగానే ఇండెన్ట్ ఇవ్వాలని సూచించారు. రవాణలో సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అకాల వర్షాలకు నీళ్లు నిలిచే ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేయరాదని, అకాల వర్షాలకు రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి అందజేసిన చెక్కు లిస్టు ప్రకారం నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. క్రాప్ బుకింగ్ చేయాలని క్రాప్ బుకింగ్ చేయని పంటలకు వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ ఇవ్వాలని తెలిపారు. గత సంవత్సరం అకాల వర్షాలు వల్ల ఇబ్బందులు పడిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్చాలని ఆయన సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిసిఓ వాల్య నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డిఆర్డిఓ బాలక ృష?, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని తదితరులు పాల్గొన్నారు.



## పేకాటపై ఉక్కుపాదం భూపాలపల్లి టాస్క్ ఫోర్స్

### ఒక ద్విచక్ర వాహనం,ఒక షిఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం



**భూపాలపల్లి అక్టోబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** పేకాట దాడిలో 10 మందిని అరెస్ట్ చేసి రూ. 50,500/- నగదు, 10 మొబైల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు, ఒక ద్విచక్ర వాహనం మరియు ఒక షిఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ బ ృందంతో కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిచర్ల అటవీ ప్రాంతంలో దాడిని నిర్వహించడం జరిగింది.నమ్మదగిన సమాచారం ఆధారంగా జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ. 50,500/- నగదు, 10 మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు, మరియు 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.తదుపరి చట్టపరమైన చర్యల కోసం నిందితులు మరియు స్వాధీనం చేసుకున్న వస్తువులు కొయ్యూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించబడ్డాయి.ఈ సందరరేగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా,సామాజికంగా దెబ్బతింటున్నాయి. ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో చెడు మార్గాలను ఎంచుకోవడం ఆందోళనకరం.కష్టపడి సంపాదించినదే నిలుస్తుంది. ప్రజలు ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలని కోరారు.

## బుగులోని జాతర సందర్భంగా అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్...





**భూపాలపల్లి అక్టోబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** బుధవారం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామం పరిధిలో గల జరుగబోయే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర సందరరేగా పలు అభివ ృద్ధి పనులను పరిశీలించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మెట్ల వెడల్పు , కోనేరు, మంచినీరు బావి పనులకు మంజూరి ఇవ్వడం జరిగిందని మరియు కొత్తపల్లి నుండి బుగులోని జాతరకు రోడ్డు, తిరుమలగిరి నుండీ బుగులోని జాతర వరకు రోడ్డు మరియు జగ్గయ్య పేట నుండి బుగులోని జాతర వరకు రోడ్డు నిర్మాణ పనులకు 5.5 కోట్ల రూపాయలతో మంజూరు ఇవ్వడం జరిగిందని ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మరియు గుత్తేదారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణ రెడ్డి,భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ కిష్టయ్య, ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు పంచాయతీ రాజ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.అనంతరం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శనం చేసుకుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవాలయం నిర్మాణ పనులను పరిశీలించారు.



## ఓటు చోరీ ని అడ్డుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం-మోతిలాల్ నాయక్



**వెల్దండ, అక్టోబర్ 15, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చోరీ కార్యక్రమం నిర్వహించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో 100.సంతకాల సేకరణ చేపట్టాలని ఏఐసీసీ ఆదేశించింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి లు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందరరేగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ పెద్ద ఎత్తున ఓటు చోరీ చేసి కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మోతిలాల్ నాయక్, భూపతి రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,సంజీవ్ కుమార్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కొయ్యల పుల్లయ్య, ముదిగొండ రమేష్, గుద్దేటి కిష్టాల్, బాణావత్ శంకర్ నాయక్, నారాయణ నాయక్, భరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిపిఓలకు భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై శిక్షణా జిల్లా కలెక్టర్

రెవెన్యూ శాఖకు జి.పి.ఓ లు కళ్ళు లాంటి వారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నూతనంగా నియమితులైన జి.పి.ఓ లకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై విధుల పట్ల జి.పి.ఓ లకు మార్గదర్శక సూచనలు చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ విధులు అత్యంత కీలకమని, చాలా బాధ్యతాయుతమైనటువంటి జి.పి.ఓ లు గ్రామాల్లో ప్రభుత్వానికి కళ్లు, చెవులు లాంటి వారని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం వారి ప్రధాన బాధ్యతని తెలిపారు. భూముల సమస్యలు, రైతుల ఇబ్బందులు, ప్రజల అభ్యర్థనలను మొదటగా గుర్తించేది జి.పి.ఓ లేనని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టంను ప్రవేశపెట్టిందని, ప్రతి జి.పి.ఓ ఈ చట్టంపై పూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 54 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలనలో జి.పి.ఓ లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ?ంగా పరిశీలించి, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు.గతంలో జరిగిన తప్పిదాలు పునరావ ృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా అవినీతి లేదా అక్రమాలకు పాల్పడితే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మన కర్తవ్యమని గుర్తుంచుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.జి.పి.ఓ లు తమ పనిని సేవా ద ృక్పథంతో, ప్రజల సంక్షేమాన్ని ద ృష్టిలో ఉంచుకుని నిర్వర్తిస్తే, భూ భారతి కార్యక్రమం విజయవంతమవుతుందని కలెక్టర్ రాహుల్ శర్మ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, జిపివోలు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తల అభీష్టం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక..

**అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి ..నీలం మధు ముదిరాజ్..**

**పటాన్ చెరు లో ఏఐసీసీ అబ్జర్వర్ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం..**

**కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ..**






**మెదక్ అక్టోబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** కార్యకర్తలు, మండల, బ్లాక్ స్థాయి అధ్యక్షుల అభీష్టం మేరకే సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం అశోక్ నగర్ లోని సితార గ్రాండ్ హోటల్ లో ఏఐసీసీ అబ్జర్వర్ సజరిట లైత్ ప్లాంగ్, పీసీసీ అబ్జర్వర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు గార్ల ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సంఘటన్ స ృజన్ అభియాన్ సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సంఘటన్ స ృజన్ అభియాన్ లో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని జిల్లా అధ్యక్షులను ఎంపిక చేయడం శుభపరిణామన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పార్టీ కోసం కష్టపడే నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకునే వెసలుబాటు కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గలా బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఎంపిక చేసే అధ్యక్షుడికి మనమంతా సంపూర?ంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన మనమంతా కలిసి పనిచేసి పార్టీ అభివ ృద్ధి కోసం క ృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ముజాహిద్ ఆలం ఖాన్, గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, శశికళ యాదవరెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి, బ్లాక్, మండల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..





## పద్మ అనిల్ ముదిరాజ్ చొరవతో.. విద్యుత్ స్తంభం ఏర్పాటు..!

**తలకొండపల్లి ,అక్టోబర్ 15 ,పల్లె వెలుగు దినపత్రిక:** తలకొండపల్లి మండల కేంద్రం లోని వివేకానంద నగర్ కాలనీలో విద్యుత్ స్తంభం మధ్య దూరం ఎక్కువగా ఉండడంతో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా క్రిందకు వేలాడు తూ ఉండటం జరిగింది. ఈ విషయాన్ని వివేకానంద నగర్ కాలనీవాసులు మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్ ద ృష్టికి తీసుకెళ్లడం తో వెంటనే సమస్యను ఏఈ విజయ్ ని కలసి ప్రమాదం పొంచి ఉన్నందున నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరగా .. సానుకూలంగా స్పందించిన ఏఈ విజయ్ విద్యుత్ స్తంభం ను ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీవాసులు ఏఈ ని అభినందించారు.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుక



**భూపాలపల్లి అక్టోబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు.అనంతరం ప్రిన్సిపాల్ మేకల రమేష్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..అబ్దుల్ కలాం దేశానికి ఎనలేవ సేవ చేశారని ఇంజనీర్ గా శాస్త్రవేత్తగా భారత రాష్ట్రపతిగా తమ సేవలను అందించారని మనం ఏదైనా సాధించాలంటే దానికి కోరిక ఆశ నమ్మకం ఈ మూడింటి పైన ద ృష్టి పెట్టాలని మీ మీద మీకు నమ్మకం ఉండాలని అనేవారు మీ గమ్యాన్ని చేరాలంటే పట్టుదలతో క ృషి శ్రమ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నీలం రవీందర్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు ,వాణి జ్యోత్స్న,శివ ప్రసాద్,రాజు,ఆయేషా,శ్రీలత,కలీం పాషా,రామస్వామి,భాస్కరు,పుట్ట రాజు,మోరేసాగర్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మ ృతుల కుటుంబాలకు ఆర్థికసాయం





## బైక్ ప్రమాదంలో కింద పడ్డ ఆరు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ ..

**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 15, ( పల్లె వెలుగు ) :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం ఎక్కయిపల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం 5 మంది అనారోగ్యంతో మ ృతి చెందారు అదేవిధంగా బైకు ప్రమాదంలో కింద పడ్డ వ్యక్తి ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహేష్ యాదవ్ అదేవిధంగా వెంకటమ్మ భర్త రామచంద్రి అనారోగ్యంతో మ ృతి చెందారు ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా ఈర్ల పల్లి రాములమ్మ అత్తగారు బుడ్డమ్మ అనారోగ్యంతో మ ృతి చెందారు ఈ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈర్లపల్లి అనిత భర్త రాజు అనారోగ్యంతో మ ృతి చెందారు. 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు పెద్ద రాములయ్య భార్య పున్నమ్మ అనారోగ్యంతో మ ృతి చెందారు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు దేరంగుల అమ ృత భర్త నరసింహ అనారోగ్యంతో మ ృతి చెందారు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా యాదయ్య బైకు యాక్సిడెంట్లో ప్రమాద శాతం కిందపడ్డాడు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు ఆ వ్యక్తిని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సందరేగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ మ ృతుల కుటుంబాలను పరామర్శించి మొత్తం 6 కుటుంబాలకు 30000 ఆర్థిక సాయం చేయడం జరిగిందని అని తెలియజేశారు అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని ఇలాంటి ఇబ్బంది వచ్చిన నాకు తెలియజేయాలని కుటుంబాలకు భరోసా ఇచ్చారు అదేవిధంగా ఊరి అభివ ృద్ధిలో ముందుంటా ఎవరికి ఏ సాయం కావాలన్నా నాకు తెలియజేయండి నా వంతు సహా సహకారాలు ఉంటాయని ఈ సందరేగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ చంటి బిక్షపతి నవీన్ సాదిక్ రాజేష్ లక్ష్మణ్ మధు మహేష్ రాకేష్ వినోద్ రమేష్ శ్రీకాంతు శ్రీధర్ వంశీ శేఖర్ గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు - జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 15, ( పల్లె వెలుగు ) :** ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (%ూశీశ్రీఱషవ ఖీశ్రీఱస్త్ర ఋు౭%)" నిర్వహణ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల స్మరణలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు ఈ సందరేగా విద్యార్థుల కోసం ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలి నిర్వహణపోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, %ఖూూ% తెలిపారు 6వ తరగతి నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చు

**వ్యాసం అంశం:** (డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)వ్యాసం 500 పదాల లోపు ఉండాలివిద్యార్థులు తమ వ్యాసాన్ని 31.10.2025లి లోపు సమర్పించాలిపోటీ కోసం లింక్: ?? మీ పేరు, విద్యార్హత వివరాలు నమోదు చేసి, వ్యాస ఫోటో లేదా అప్‌లోడ్ చేయాలిప్రతి భాషలో 1వ, 2వ, 3వ స్థానాల విజేతలకు బహుమతులు ప్రదానం ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా ఎస్పీ సూచన.

## మ ృతుని కుటుంబానికి ఆర్థిక సాయం
### జూపల్లి భాస్కరరావు





**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 15, ( పల్లెవెలుగు ) :** చారగొండ: మండలంలోని గోకారం గ్రామానికి చెందిన ఎండి జావీద్అనారోగ్యంతో మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న వెల్దండ సింగిల్ విండో చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు మ ృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో. విజేందర్ గౌడ్ చెదురుపల్లి వెంకటయ్య గౌడ్ ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి కొండలు పోలే రవి. పరిసరాములు. మేరే సాయి.తదితరులు పాల్గొన్నారు వారి క కుటుంబ సభ్యులు భాస్కర్ రావు గారికి ధన్యవాదాలు తెలిపారు

## మాజీ రాజ్యసభ సభ్యునికి..ఘన సన్మానం.



**వెల్దండ ,అక్టోబర్ 15, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన శ్రీశైల దేవస్థాన అన్న సత్రం డైరెక్టర్, నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామక ృష? మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈనెల 16 న శ్రీశైల పుణ్యక్షేత్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందరేగా టీజీ వెంకటేష్ అన్నదాన సత్రం ఏర్పాట్లను పరిశీలించి, నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, డైరెక్టర్ బచ్చు రామక ృష?, మేడిశెట్టి సురేష్, ఉప్పల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## కోటగుళ్ల లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ సందడి
### పదిరోజుల శిక్షణలో భాగంగా ఆలయ సందర్శన

**భూపాలపల్లి అక్టోబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను బుధవారం వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 10 రోజుల శిక్షణలో భాగంగా సందర్శించారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఇరాన్ దేశం నుండి శిక్షణ నిమిత్తం రామప్ప లో జరుగుతున్న వరల్డ్ హెరిటేజ్ వాలంటీస్ క్యాంపు కి వచ్చిన శిక్షణ విద్యార్థిని విద్యార్థులు శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శణలో భాగంగా గణపురం కోటగుళ్లను సందర్శించారు. డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ వారికి దేవాలయాల చరిత్రను వాటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు గ టెక్నికల్ గా గణపురం దేవాలయం ఆర్కిటెక్చర్ ను వివరించారు. వారి వెంట కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ శ్రీధర్ రావు కోఆర్డినేటర్ వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శివలింగ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులనువెంటనేశిక్షించాలి
### అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్..



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 15, ( పల్లెవెలుగు ) :** తెలకపల్లి మండలం ఆలేరు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి గారి ఆధ్వర్యంలో శివలింగాన్ని ధ్వంసంలి చేసిన దుండగులను శిక్షించాలని హిందూ సంఘాలన్నీ ఏకమై గుడి ముందు బైఠాయించి నిరసన తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గారు హాజరై హిందువులందరూ కూడా ఏకం కండి, ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం నిందితులు ఎంతటి వారైనా ఏ మతానికి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని వారు కోరడం జరిగింది.. అలాగే హిందువులు కూడా అందరూ ఒకే తాటిపై ఉంటూ మన గుడి మనమే రక్షించుకోవాలి, మన దేశాన్నితో పాటు మన గుళ్లను కాపాడుకోవాల్సినలి బాధ్యత ప్రతి ఒక్క హిందూపై ఉందని వారు అనడం జరిగింది.. గుళ్ళ పై దాడులు చేస్తే సహించేది లేదు దేశంలో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో అన్ని మతాలవారు చాలా ప్రశాంతంగా ఉన్నారులి కొంతమంది కావాలనీ ఇలాంటి పనులు చేయడం వలన శాంతిభద్రతలకు వివాదం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు కానీ చట్టం ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టవద్దనీ వారు ఈ సందరేగా తెలియజేయడం జరిగింది.. హిందువులంటే కులాలు కాదు హిందువులంటే అందరిని గౌరవించి, అందరిని ఆదరించే గొప్ప సంస్క ృతిని కాపాడుతున్న వారు అనేది మర్చిపోవద్దని అలాగే దేశంలో ఉంటూ దేశంలో తింటూ దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్క శక్తిని కూడా వదిలిపెట్టవద్దనిలి, అలాగే నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం దేశంలో ఉన్న అన్ని గుడులను ఆధ్యాత్మిక వైపు సనాతన ధర్మం వైపు హిందువులు ఏకతాటిపై ఉండాలని వారు ఈ సందరేగా తెలియజేయడం జరిగింది.. ఈ చర్యకు పాల్పడిన దుండగులను వెంటనే పోలీసు వారు పట్టుకొని తగిన శిక్ష విధించకుంటే హిందువులంతా ఒక్కటై వారికి శిక్ష హిందువుల విధించాల్సి వస్తుందని హెచ్చరించారు.. అలాగే గుడి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఆ పరమశివుని శివలింగాన్ని మళ్ళీ పునః ప్రతిష్టించాలని దానికావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని మాజీ %మీూూ% గువ్వల బాలరాజు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ హిందువులంటే కేవలం ఓటు బ్యాంకు రాజకీయమే కాదు హిందువులంటే అన్ని పార్టీల్లో ఉన్న హిందువులు అని గుర్తు చేసుకోండి రాజకీయ నాయకులారా అని వారు అనడం జరిగింది రాజకీయాలు పక్కన పెట్టి హిందువులకు ఏ ఆపద వచ్చినా అందరూ ఒకే మాటపై ఉంటూ గుళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువునిపై ఉందని వారు ఈ సందరేగా తెలియజేయడం జరిగింది..



## సుక్కేసి చిక్కేస్తే జైలుకే.. కల్వకుర్తి ఎస్ ఐ మాధవరెడ్డి..!




**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 ,పల్లె వెలుగు వదిన పత్రిక:** కల్వకుర్తి పట్టణంలో జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ముకురాల గ్రామానికి చెందిన పరశరాములు పై కేసు నమోదు చేసి స్థానిక కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి శ్రీదేవి అతనికి ఒక్కరోజు జైలు శిక్షతోపాటు రూ. 600 జరిమానా విధించారని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి బుధవారం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై,మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మ ృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన.. గ్రామ యువకులు..!



**వెల్దండ, అక్టోబర్ 15, (పల్లె వెలుగు దినపత్రిక):** వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే మహేష్ (31) ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడం జరిగింది. ఏం తెలుసుకున్న చెదురుపల్లి గ్రామ యువకులు కుల, మత, పార్టీలకతీతంగా వచ్చి తమ వంతు సహాయంగా అందరూ కలిసి మహేష్ కుటుంబానికి రూ. 15 వేల రెండు వందల రూపాయలు బుధవారం రోజు. నారోజు రాఘవాచారి, ఎడ్ల ఆంజనేయులు యాదవ్ లు ఆధ్వర్యంలో మ ృతుని భార్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలే .అశోక్, కొమ్ము నరసింహ, పోలే అంజయ్య, పోలే తిరుపతి, కొప్పు మహేష్, పోలే రాజు, కొమ్ము శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్.. కేశ మల్ల క ృష్ణ



**వెల్దండ, అక్టోబర్ 15 ,(పల్లె వెలుగు దినపత్రిక):** అనారోగ్యానికి గురై ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని.. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల క ృష? అన్నారు. దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కానుక అలివేలు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 30 వేల రూపాయల చెక్కు ను బాధితురాలికి పెద్దాపూర్ గ్రామంలో కేశమల్ల క ృష? అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, శ్రీను, సుధాకర్ రెడ్డి, తిరుపతి నాయక్, శ్రీను నాయక్, నవీన్ నాయక్, వెంకటేష్, రమేష్, అరుణ్, జగన్, తరుణ్, విక్కీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీకి బిగ్ షాక్.. సీఎం ఎదుట లొంగిపోనున్న 'ఆశన్న'



**హైదరాబాద్ అక్టోబర్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** మావోయిస్టు పార్టీ భారీ ఎదురుదెబ్బ. మావోయిస్టు ఉద్యమ చరిత్రలో అత్యంత మేధావి, ఆలోచన పరుడిగా పేరుపొందిన మల్లోజుల వేణుగోపాల్ రావు మహరాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. మల్లోజుల లొంగిపోయిన కొన్ని గంటల వ్యవధిలోనే మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న ఛత్తీస్‌గఢ్ సీఎం విష?దేవ్ సాయ్ ఎదుట గురువారంలొంగిపోనున్నట్లు సమాచారం. ఇదే జరిగితే మావోయిస్టు ఉద్యమానికి ఓ కుదుపేనని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే గురువారం? సీఎం విష?దేవ్ ఎదుట లొంగిపోయేందుకు ఆశన్న టీం జగదల్‌పూర్ చేరుకున్నారని తెలుస్తోంది. ఆయుధాలతో ఆశన్న టీం మొత్తం 70 మంది మావోయిస్టులు సరెండర్ కానున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. తమ ఆయుధాలను సైతం అప్పగించే ఈ బ ృందంలో డీకేఎస్జ్సీ సభ్యులు రాజమన్, రనితలతో సహా ఉత్తర బస్తర్, మాడ్ డివిజన్లకు చెందిన పలువురు. డివిజన్ కమిటీ సభ్యులు, కంపెనీ, ప్లాటూన్ కమాండర్లు, పార్టీ పార్టీ కమిటీల సభ్యులు ఉన్నారని తెలుస్తోంది.బుధవారం ఉదయం గడ్చిరోలిలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ సమక్షంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ నాయకత్వంలో 60 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా లొంగిపోయిన విషయం తెలిసిందే.

## ఘనంగా యువ నాయకుడు గుద్దేటి కిష్టాల్ జన్మదిన వేడుకలు



**వెల్దండ, అక్టోబర్, 15, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గుద్దేటి కిష్టాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుద్దేటి కిష్టాల్ ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, పుల్లయ్య, ఎండి రషీద్, ముదిగొండ రమేష్, ఎర్ర శ్రీను ముదిరాజ్, బాణావత్ శంకర్ నాయక్, రేవెల్లి రాజు, భరత్ గౌడ్, పకాడీ రామాంజనేయులు, పకాడి. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి.. పశు వైద్యాధికారి శ్యాంసుందర్



**వెల్దండ, అక్టోబర్ 15, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర మరియు రాచూర్ గ్రామాలలో పశువులకు గాలి కుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్య అధికారి డాక్టర్ శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందరేగా డాక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ.. గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు పాడి రైతులు తమ పశువులకు తప్పకుండా వేయించాలని సూచించారు. అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు నెల రోజులపాటు మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు, 4 నెలలు దాటిన దూడలకు, గాలికుంటు వ్యాధి సోకుండా నివారణా టీకాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణీందర్ రెడ్డి, గోపాలమిత్ర వైద్యులు మొగులయ్య, విజేందర్, రైతులు వెంకటేశ్వరరావు, నవీన్ , ఎల్లయ్య, లక్ష్మయ్య, గుల్ల.జంగయ్య పాల్గొన్నారు.

# ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న కన్నతల్లిని, జన్మభూమిని మర్చిపోకూడదు..







**పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం స్కూల్లో ఓనమాలు నేర్చి నేడు కేరళ డీజీపీగా పనిచేస్తున్న...**

**నా తల్లిదండ్రులు, గురువులు మార్గదర్శకత్వం, స్నేహితులు ప్రేమ నన్ను ఉన్నతంగా నిలిపాయి అనడంలో సందేహం లేదు...**

**జీవితంలో అత్యున్నతమైనది "కృతజ్ఞత" దానగుణం ఔన్నత్యానికి, వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడతాయి..**

**విద్యార్థులు సోషల్ మీడియా మాయలో జీవితానికి అడ్డంకులు ఏర్పరచుకోవద్దు..**

**మాదకద్రవ్యాలు సవాలు నుండి మన చిన్నారులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైన ఉంది...**

**కేరళ రాష్ట్ర డిజిపి రావాడ ఆజాద్ చంద్రశేఖర్, ఐపిఎస్.,**

వీరవాసరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 15పల్లె వెలుగు పోలీసింగ్ అనేది నిరాడంబర అధికారిగా ఉండడమే కాకుండా, ప్రజల జీవితాలకు నమ్మకం కలిగించడం ఒక బాధ్యత అని కేరళ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రావాడ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం గ్రామంలో జన్మించి, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో ఒక అత్యున్నత పదవిలో పనిచేస్తున్న రావాడ ఆజాద్ చంద్రశేఖర్ కు వీరవాసరం గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బంధువులు, స్నేహితులు మధ్య మంగళవారం వీరవాసరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా సన్మాన కార్యక్రమంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ పీతల సుజాత, వీరవాసరం పాఠశాలలో చదువుకున్న ఉన్నత అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కేరళ రాష్ట్ర డిజిపి రావాడ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదువుకున్నానని, కేరళ రాష్ట్రం డీజిపి గా ఎదగడానికి ప్రధాన కారణం గురువులు, ఊరి ప్రజల ఆశీస్సులే కారణం అన్నారు. ఇదే ఊరిలో నాతో పాటు ఇంట్లో పూర్తి చేసుకున్న ఎం. సుబ్బారెడ్డి, చికిలే సుధాకర్, నేను ఆల్ ఇండియా సర్వీసులకు ఎంపిక రావడం, వివిధ రాష్ట్రాల్లో అత్యున్నత పదవులలో ఉండడం వీరవాసరం ఖ్యాతి దేశం మొత్తం తెలిసిందన్నారు. జీవితం అనేది శక్తి, సమయం యొక్క భవిష్యత్తు (%ూఅటవ అం ఖ టబ్బతీవ శీట్ అఎవ శీట వఅవతీస్రం%) గా వరి?ంచారు. ఆరోజును ఎలా వాడుకుందాం, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలనేది ప్రధానంగా పెట్టుకోవాలన్నారు. ఏదైనా సాధించాలంటే ఫిజికల్ ఎనర్జీ, మెంటల్ ఎనర్జీ, ఎమోషనల్ ఎనర్జీ, స్పిరిట్యుల్ ఎనర్జీ అనేవి ప్రధానంగా ఉండాలని, ఉన్న సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. నేను సాధారణ విద్యార్థిని ఐపిఎస్ సాధించడంలో యోగ్యత, యోగం కూడా కలిసి ఉన్నాయన్నారు. యోగ్యత ఉంటే యోగం భగవంతుడు చూపిస్తాడని వ్యాఖ్యానించారు. మన పుట్టిన ప్రదేశానికి, చదువుకున్న ప్రాంతానికి, విద్య నేర్పిన గురువులకు, స్నేహితులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరిలో ఫర్ గివ్ నెస్ ఉండాలన్నారు. ఎప్పుడూ కూడా విద్యార్థులు గుర్తుంచుకోవాల్సింది పోలిక ఉండకూడదని, అది ఔన్నత్యానికి ఉపయోగపడుతుందన్నారు. దానగుణం ఔన్నత్యానికి, వ్యక్తిగత అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. పొలం పనులు కూడా చేశానని, విద్యార్థులు గురువుల ఉపదేశాలలు, మార్గదర్శకంలో ఎంతో సాధించగలరన్నారు. ఈ సందర్భంలో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్వీసును ఆనందిస్తూ, కష్టనష్టాలను అనుభవిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. పోలీసింగ్ అనేది సాధారణ అధికారిక ఉండటంతోపాటు, ప్రజల జీవితాల్లో నమ్మకం కలిగించడం ఒక బాధ్యత అన్నారు. కేరళ రాష్ట్రంలో పెద్ద ఛాలెంజింగ్ గా ఉన్న, ప్రజల పక్షాన కృషి చేశానని, కృషి చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. మనం చేసే పనిలో ఆత్మీయత, గొప్పతనం అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. ఇంటర్నెట్ కు పిల్లలు బానిసలు కాకూడదని, సరైన మార్గంలో వాడుకోవాలన్నారు. లేకపోతే జీవితంలో అడ్డంకులను ఎదుర్కోవాల్సి వస్తుందని, తల్లిదండ్రులు పిల్లలు దీని బారిన పడకుండా చూడాలన్న. ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాల వినియోగం ఒక సవాలుగా ఉందని పోలీస్ వ్యవస్థ ఎంత కట్టడి చేసిన, మన పిల్లలను కాపాడుకోవడానికి అదనంగా సామాజిక బాధ్యత అవసరం అన్నారు. స్ఫూర్తిదాయకంగా సాగిన ప్రసంగం అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. చివరిగా జై వీరవాసరం.. జై ఆంధ్ర ప్రదేశ్.. జైహింద్ అంటూ ప్రసంగాన్ని ముగించారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేరళ డిజిపి గా రావాడ ఆజాద్ చంద్రశేఖర్ పశ్చిమగోదావరి జిల్లావాసి కావడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. మన ప్రాంతం వారు కేరళ డీజీపీగా ఉండటం ఉమ్మడి, తెలుగు రాష్ట్రాలు ప్రజలు ఎంతో అభినందించవలసిన విషయం అన్నారు. తల్లిదండ్రులు, గురువులు, స్నేహితులు పాత్ర ఎంతో విలువైనది అన్నారు. భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పునపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ నా నియోజకవర్గంలోని వ్యక్తి ఒక రాష్ట్రానికి డిజిపిగా కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి వీరవల్లి గోపాలకృష?, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ పీతల సుజాత, పాఠశాల, కళాశాల పూర్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, స్థానిక పెద్దలు, నాయకులు, ప్రజలు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. .





# దానాలలోకెల్లా రక్తదానం గొప్పది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 15, పల్లె వెలుగు అమృతతుల్యమైన రక్తాన్ని దానం ఇవ్వడం ద్వారా మరొకరికి ప్రాణదాతగా నిలవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు బుధవారం పశ్చిమ గోదావరి శాఖ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భీమవరం టౌన్ హాల్లో నిర్వహించిన సి.పి.ఆర్ అవగాహన వారోత్సవం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా సిపిఆర్ ప్రక్రియను చేసి చూపించారు. అనంతరం రక్తదాతలతో మాట్లాడి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రాణరక్షణకు ప్రతి ఒక్కరు సి.పి.ఆర్ నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడమే సిపిఆర్ వారోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు. సిపిఆర్ పై అవగాహన కలిగి ఉంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడడానికి వీలవుతుందన్నారు. రక్తదానం అనేది బృహత్తర కార్యమని, రక్తదానం ద్వారా సేకరించిన రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తుల ప్రాణాలను కాపాడడానికి వీలవుతుందన్నారు. రక్తం స్వయంగా ఉత్పత్తి చేయలేనిదని, కేవలం రక్తం సేకరణ ద్వారానే సాధ్యం అన్నారు. రక్తాన్ని ముందుగా సేకరించి సరైన పద్ధతుల్లో నిల్వ ఉంచి, అవసరమైన వారికి వినియోగించడం జరుగుతుందని, అప్పటికప్పుడు రక్తం సేకరించడం కష్ట సాధ్యం అన్నారు. దీని కారణంగానే రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడేందుకు సహకారం అందించాలన్నారు. నేడు నిర్వహించిన రక్తదాన శిబిరంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు, ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు సుమారు 350 మంది పాల్గొనడం ఎంతో సంతోషించదగిన విషయమని, రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. తొలుత రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ మరియు పశ్చిమ గోదావరి జిల్లా శాఖ అధ్యక్షురాలు చదలవాడ నాగరాణి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లా శాఖ రెడ్ క్రాస్ చైర్మన్ డా.ఎం.ఎస్.వి.ఎస్. భద్రి రాజు మాట్లాడుతూ ప్రజలందరూ సి.పి.ఆర్ శిక్షణ పొందాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ రోజు కాపు కళ్యాణ మండపం వద్ద మహిళల కోసం, ఆదర్శనగర్ కోదండ రామాలయం వద్ద ప్రజల కోసం సి.పి.ఆర్. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓ గీతా బాయి, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ ఓబిలిశెట్టి కనకరాజు, రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ప్రవీణ్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ గోపిశెట్టి మురళీ కృషా?రావు, కోఆర్డినేటర్ శీలం మల్లేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## పెట్టుబడులకు స్వర్గధామిగా మారిన

# స్వర్ణాంధ్రప్రదేశ్...

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....



అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 15 పల్లె వెలుగు రాష్ట్రంలో పెట్టుబడులకు బిందువుగా ఏపీ మారిందని విశాఖపట్నంలో. గూగుల్ టిసిఎస్ కాగ్నిజెంట్ గూగుల్ వంటి ప్రముఖ సంస్థల రాకతో రాష్ట్రం దేశంలోనే ఐటీ, డేటా సెంటర్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో గణనీయంగా వెలుగొందుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగుల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 14 నేలల్లోనే రాష్ట్రానికి రూ.10.06,799 కోట్ల పెట్టబడులను ఆకర్షించటంతో పాటు 9 లక్షల ఉద్యోగ అవకాశాలు లభించాయని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన ప్రోత్సాహక ప్యాకేజీలు ఫ్రెండ్లీ పాలసీలు ద్వారా పారిశ్రామిక వృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించిందని. ముఖ్యంగా, పరిశ్రమాలకు భూమిని తక్కువ ధరవి కేటాయించడం పన్ను మినహాయింపులు, డీకార్బనైజేషన్ సబ్సిడీ వంటి విధానాలతో పరిశ్రమలు కొత్తగా రావడాన్ని ప్రోత్సహించిందని. సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థలో మరింత వేగవంతం చేసి ఎలక్ట్రానిక్ విధానంలో అనుమతులు ఇస్తుందని ఆయన తెలిపారు పోర్టులు ఎయిర్ పోర్టులు రోడ్లు లాజిస్టిక్స్ హెడ్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని ఆయన తెలిపారు ఐటి, ఎలక్ట్రానిక్స్ గ్రీన్ ఎనర్జీ ఎనర్జీ, ఫార్మా టెక్స్ టైల్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు రాబట్టేందుకు పలు రకాల పాలసీలను ప్రకటించిందని ఆయన తెలిపారు నైపుణ్యాభివృద్ధి ద్వారా పరిశ్రమలకు తగిన మానవ వనరులు అందజేయడం కోసం కాలేజీలలోనే విద్యార్థుల్లో స్కిల్ ను పెంచేందుకు ట్రైనింగ్ ఇస్తుందని ఆయన తెలిపారు అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమాంతరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని. అందులో భాగంగా విశాఖను ఏఐ ఐటీ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు అంతపెద్ద డేటా సెంటర్ ను గూగుల్ సంస్థ రూ 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో ఏఐ సిటీని ఏర్పాటు చేయనుందని ఆయన తెలిపారు టాటా కాన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్ 21 ఎకరాల్లో ఏర్పాటు కానుందని 14 వందల కోట్ల పెట్టుబడితో సుమారు 14వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని ముందుడుగు వేసిందని ఆయన తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ కాగ్నిజెంట్ సంస్థ కూడా 21.31 ఎకరాల్లో డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుందని రూ 1.583 కోట్ల పెట్టుబడితో ప్రత్యక్షంగా 8000 మందికి ఈ సంవత్సరం ఉద్యోగాలు ఇస్తుందని ఈ రెండు సంస్థలు భూమిని కేవలం ఎకరా 99 పైసలు చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు ప్రపంచ టిక్ దిగ్గఏర్పాటు 14 కోట్ల పెట్టుబడితో 14 ప్రత్యక్ష ఉద్యోగాల కల 21.31 ఎకరాల్లో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు రూ 1583 కోట్ల పెట్టుబడితో ప్రత్యక్షంగా 8 వేల మందికి ఈ సంస్థ ఉద్యోగాలు ఇవ్వనున్నదని ఈ రెండు సంస్థలకు భూమిని కేవలం ఎకరా రూ. 99 పైసలు చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద 1గిగా వాట్ డేటా సెంటర్ రూ 53 వేల కోట్లతో 25 వేల మంది కి ఉపాధి కల్పనకు ముందుకొచ్చిందని దీనిని అధికారం గానే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్ ప్రకటించిందని ఆయన తెలిపారు ప్రకటించిందని ఆయన తెలిపారు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ పెట్టుబడులకు కేంద్రం బిందువుగా రాష్ట్రాన్ని మార్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు మైక్రోసాఫ్ట్ చైర్మన్ బిల్ గేట్స్ మిట్టల్ గ్రూప్ టిసిఎస్ చైర్మన్ చంద్రశేఖరన్ వంటి టెక్ దిగ్గజ నేతలతో చంద్రబాబు సమావేశాలు నిర్వహించారని ఆయన తెలిపారు దావోస్ లో పర్యటించి రాష్ట్రములో పరిశ్రమలు స్థాపనకు ఉన్న అపార వనరులను అనుకూలతను పారిశ్రామికవేత్తలకు వివరించారని, చంద్రబాబు లోకేష్ ల పర్యటన లవల్ల రాష్టానికి పెట్టుబడులు రావడంతో దోహదపడ్డాయి ఆయన తెలిపారు

# ప్రధాని పర్యటనను విజయవంతం చేయండి.

## కర్నూలు ఉమ్మడి జిల్లాటీడీపీ మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు




ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 15 పల్లె వెలుగు జిల్లాలో ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేద్దామని టిడిపి కర్నూలు ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ మండలం పరిధిలోని అహోబిలంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ సారాధ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధానమంత్రి పాల్గొనే బహిరంగ సభకు భారీ ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తోనే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భారత ప్రధానమంత్రి రావడం ఎంతో శుభపరిణామమనీ, రాయలసీమ అభివృద్ధికి ప్రధానమంత్రి పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక పూజలు, దర్శనం అనంతరం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ది చేకూరే అంశం, రాయలసీమ అందులో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని ఆమె తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి భారీగా తరలివచ్చే విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## ఏ పి ఐ ఐ సి పరిశ్రమ భాగస్వామి డ్రైవను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి




ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 15 పల్లె వెలుగు జిల్లాలో నెలరోజుల పాటు " ఏ పి ఐ ఐ సి పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం సాయంత్రం ఏ పి ఐ ఐ సి పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" పై ముద్రించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగా ఈ నెల 15 నుండి నవంబర్,15వ తేదీ వరకు నెలరోజుల పాటు "ఏ పి ఐ ఐ సీ పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" అమలు చేస్తూ 4 వారాలపాటు పారిశ్రామిక ప్రాంతాలలో పారిశ్రామిక పార్కులను స్థిరత్వం, భద్రత మరియు పెట్టుబడిదారుల సంసిద్ధత యొక్క ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయడం, పౌర మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, పచ్చదనం, నీరు %ు% ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్, ప్రభృతులు పాల్గొన్నారు.ు-

# జిఎస్టీ ఫలాలు ప్రజలకు చేరి, వారికుటుంబాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలి.





## సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు పూర్తి అవగాహన కలిగించాలి. అంగరంగ వైభవంగా " హేలాపురి ఉత్సవం" గ్రాండు షాపింగు ఫెస్టివల్. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబరు 15 పల్లె వెలుగు స్థానిక సిఆర్ రెడ్డి కళాశాల గ్రౌండులో బుధవారం సాయంత్రం పండుగ వాతావరణంలో జరిగిన మూడవ రోజు హేలాపురి ఉత్సవం గ్రాండు షాపింగు ఫెస్టివల్ ను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సందర్శించారు. ప్రతి స్టాల్ ను సందర్శించి, స్టాల్ లో ఉన్న వస్తువులు పాత ధర, కొత్త ధర తేడాను గమనించి, ఇదే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కొన్ని వస్తువులను జిల్లా కలెక్టరు కొనుగోలు చేశారు. ఈ సందరరేగా ప్రదర్శించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థిని, విద్యార్థులుచే ప్రదర్శించిన న ృత్యాలు ప్రజలుతో కలిసి జిల్లా కలెక్టరు తిలకించారు. ఈ సందరరేగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ ద్వారా తీసుకువచ్చిన సంస్కరణలు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారికి ప్రతినెల కొంత ఆదాయం పొందుతారని అన్నారు. ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని, జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ భారతీయ, రాష్ట్ర బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడ తాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ, రాష్ట్ర అభివ ృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ మంచి ఆదాయం పెరుగుతుందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఏలా మేలు జరిగిందో అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని అన్నారు. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని, కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జీఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జీఎస్టీ ద్వారా ప్రతి కుటుంబానికి నెలసరి రూ 5 వేలు నుండు 15 వేలు ఆదాయం పొందుతారని తెలిపారు. నిరుపేదలు, మధ్య తరగతి ప్రజలు జీవితాలకు వెలుగులు నింపటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు అమలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ, ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యత అంబరీష్, వాణిజ్యపన్నుల శాఖ

జాయింటు కమీషనరు నాగార్జున రావు, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, ఉపరవాణా కమీషనరు షేక్ కరీం, ఏలూరు నగరపాలక కమీషనరు ఏ.భానుప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వరరావు, వివిధ శాఖలు అధికారులు, ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరు అయ్యి వివిధ రకాలు వస్తువులు కొనుగోలు చేశారు..

# వైఎస్సార్సీపీ .. అంతా చీప్.. గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పార్ధసారధి పార్ధసారధి




నూజివీడు:చీఫ్ బ్యూరో అక్టోబరు:15నంది పత్రిక కుట్రలు.. కుతంత్రాలు వైఎస్సార్సీపీ నేతలకు కొత్తేం కాదు.. ప్రత్యేకించి జోగి రమేష్ లాంటి జగమెరిగిన కుట్రలు పన్నే వ్యక్తికి ప్రజలకు ఏం సమాధానం చెపుతారని రాష్ట్ర గ ృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి అన్నారు.. తమ నేత కళ్లల్లో కనిపించే ఆ క్రూరమైన ఆ ఆనందం కోసం ఎంతటి దారుణానికి అయినా ఒడిగాడతారనీ ప్రపంచం అంతటికీ తెలుసు. కాకపోతే తెలుగుదేశం పార్టీని, కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ఎదుట దోషిగా నిలబెట్టడానికి ఇంత విక ృత క్రీడ ఆడతారని కరడు గట్టిన క్రిమినల్స్ ఊహకి కూడా అందదేమోనని మంత్రి అన్నారు. స్వయంగా కల్తీ మద్యం తయారు చేయించి, ఎక్సైజ్ అధికారులకి లీకులిచ్చి రాష్ట్రం అంతా ఏరులుగా ప్రవహిస్తుంది అని, మద్యం తాగి జనం చనిపోతున్నారని దుష్ప్రచారం చేయించాలని, అల్లకల్లోలం స ృష్టించాలని జోగి రమేష్ కుట్రలు పన్నారన్నారు. ఎంతో పకడ్బందీగా ప్రణాళిక రచించారని మంత్రి తెలిపారు.. కల్తీ మద్యం పరిశ్రమే పెట్టించారు. కానీ ప్రధాన నిందితుడు నోరు తెరిచి మొత్తం కుట్ర కోణం కక్కేయడ్డంతో ప్రజలే ఇపుడు చీ కొడుతున్నారన్నారు. ఇంత క్రిమినల్ రాజకీయమా ఇలాంటి నేతలా రాష్ట్రంలో రాజకీయం చేస్తున్నారని వణికి పోతున్నారని మంత్రి తెలిపారు. సీఎం చంద్ర బాబు నాయుడు నేత ృత్వంలో ప్రభుత్వం దీనికి ధీటుగా సమాధానం చెపుతుందన్నారు. మరో సారి ఏ నాయకుడు ఇలాంటి ఆలోచనకూడా చేయకుండా కఠినంగా వ్యవహరిస్తుందని.. ఆ ఊహ కూడా రానివ్వకుండా మా ప్రభుత్వం చెక్ పెడుతుందన్నారు. ఇలాంటి విక ృత క్రీడలకు మరోసారి ఎవరూ పాల్పడకుండా గట్టిగా బుద్ధి చెపుతామన్నారు. రాజకీయం రాజకీయంలా ఉండాలి. ఇలా క్రూరంగా మారకూడదన్నారు. అడ్డూ అదుపు లేని వైఎస్సార్సీపీ అరాచకాలను ప్రజలూ గమనిస్తున్నారన్నారు. ఇలాంటి దారుణాలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లోనూ ఆందోళన కనపడుతుంది. ప్రభుత్వ మద్యం పాలసీ వల్ల నాణ్యమైన లిక్కర్ తాగుతున్నామనుకుంటున్నారు. కాని అందులోనూ విషం ఉంటుందేమోననే ఆలోచన వారీని భయకంపితులను చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కల్తీ మద్యం సంఘటనతో వైఎస్సార్సీపీ పట్ల ప్రజల్లో ఉన్న ఆ కాస్త ఆదరణ సున్నకు పడిపోవడం ఖాయం అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజామోదంతో పని చేస్తుంది.. కుట్రకోణంతో రాజకీయం అడ్డం పెట్టుకుని ప్రజలను దారుణంగా దెబ్బ తీయాలని ఆలోచన చేస్తే అదే వారికి ఎదురు తిరగడం మాత్రం ఖాయం అని మంత్రి అన్నారు. వైస్సార్సీపీ కుట్రలు ప్రజల కళ్ళకు కట్టినట్టు బట్టబయలు చేస్తామని ప్రజలే చీ కొట్టేలా చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ అభివృద్ధి కి ఆంధ్రప్రదేశ్ ఇస్తున్న ప్రాధాన్యత అభినందనీయం...





## జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్

పులివెందులచీఫ్ బ్యూరో,అక్టోబర్ 15 పల్లె వెలుగు ప్రకృతి వ్యవసాయ అభివ ృద్ధి కి ఆంధ్రప్రదేశ్ ఇస్తున్న ప్రాధాన్యత అభి నందనీయమని జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్(.డాక్టర్ ఫిలిప్పీ అకెర్మన్న)తెలిపారు... బుధవారం పులివెందుల పట్టణ శివారు లో గల ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రీసెర్చ్ %ు% లెర్నింగ్ ఇనిస్టిట్యూట్ ( ఇగ్గార్ల) ను జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్( డాక్టర్.ఫిలిప్పీ అకెర్మన్న) సందర్శించారు. వీరితో పాటు బెంగుళూరు కాన్సుల్ జనరల్ అమిత దేశాయ్, కే ఎఫ్ డబ్ల్యు బ్యాంకు నుంచి నాచురల్ రిసోర్స్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ సంగీత అగర్వాల్ కూడా అకాడమీ ని సందర్శించారు.లిఈ సందరరేగా జర్మన్ ప్రభుత్వ అంబాసిడర్ మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ లోని రైతులతో పాటు మరియు దేశంలోని మిగతా ప్రాంతాల వారికి కూడా, క ృత్రిమ ఎరువులు మరియు పురుగు మందులను నివారించి ఆదాయాన్ని మరియు నేల ఆరోగ్యాన్ని ఎలా మెరుగు పరుచుకోవాలో నేర్పడానికి ప్రక ృతి ( న్యాచురలా ర్మింగ్) వ్యవసాయ క్షేత్రాలను అభివ ృద్ధిచేయాలన్నారు.ప్రక ృతి వ్యవసాయంలో పురోగతిని చూశానని , రైతులతో మాట్లాడటం వల్ల ప్రక ృతి వ్యవసాయం అదుతేమైన పురోగతి సాధించిందని అర్థం అవుతుందన న్నారు.ఈ విధానం గ్రామీణ సమాజం లోని రైతులకు,చిన్న కమతాలు ఉన్నవారికి కూడా,బలమైన ప్రభావాన్ని చూపు తోందని,రైతు ఉత్పత్తి, శ్రేయస్సుతో పాటు ఆదాయాన్ని పెంచు కోగలరని చెప్పారు.లి ఇండో-జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ అగ్రో ఎకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ (ఇగ్గార్ల) చాలా ఆసక్తికరమైన ప్రాజెక్ట్ అని నేనుభావిస్తున్నానని,వ్యవసాయ నిపుణులు మరియు విశ్వవిద్యాలయ ఇంజనీర్ల తో కలిసి ప్రక ృతివ్యవసాయ పద్ధతులను మెరుగు పరచ వచ్చునని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజుల్లో రైతులు చాలా క ృత్రిమ ఎరువులనుఉపయో గిస్తున్నారని,చిన్న కమతాలు ఉన్న రైతులు మరీ ఎక్కువ గా పురుగు మందులను వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు . ప్రక ృతి వ్యవసాయాన్ని అవలంబించడం ద్వారా, పెట్టుబడి చాలా తక్కువ గా ఉంటుందని మరియు పంట దిగుబడి ఫలితం చాలా మెరుగ్గా ఉంటుందని న్నారు.లి జర్మనీ ప్రభుత్వం రాష్ట్రంలో సహాయం చేస్తుండటం నాకు చాలా గర్వంగా ఉందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ ప్రక ృతి వ్యవసాయ పద్ధతి ని మరింత అభివ ృద్ధి చేస్తుందని,ఇది రైతుల జీవితాలకు చాలా లాభదాయకం అని భావిస్తున్నట్లు తెలిపారు . అకాడమీ లో జరుగుతున్న కార్యక్రమాలు చాలా సంత ృప్తి నిఇచ్చాయని,రైతు శాస్త్రవేత్తలలో మహిళలు కూడా ఉండటం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్మన్ కే ఎఫ్ డబ్ల్యు బ్యాంకు అందిస్తున్న సహకారం ఎన్నో ఫలాలను అందిస్తున్నాయని ప్రశంసిస్తూ ఈసందరరే గా ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత తరుణం లో మీ సహకారం మరింత అవశ్యం అని జర్మన్ బ ృందానికి గుర్తు చేసారు.లి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ. ముఖ్యంగా కడప జిల్లా లో హార్టికల్చర్ పంటలు బాగా విస్తృతంగాపండిస్తున్నారనన్నారు.దాంట్లో బాగా కెమికల్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ కాకుండా నాచురల్ విధానం తోటి ఆవు పేడ,ఆవు మూత్రంతో చేసినటు వంటిఎరువులతో, కషాయాలతో,నాచురల్ ఇన్ ఇన్పుట్స్ తో పంటలు పండించే విధానానికి శ్రీకారం చుట్టారనన్నారు. దీనికి జర్మన్ ప్రభుత్వం ఫండింగ్ ఏర్పాటు చేశారని. కావున ఈ వ్యవస్థను చూడడానికి జర్మన్ బ ృందం వచ్చారని తెలిపారు.లి ప్రక ృతి వ్యవసాయం లో జరుగుతున్నటువంటి పరిశోధనలు రైతాంగానికి లాభంచేకూరుతుందనన్నారు.అదే విధంగా రైతులు సాయం తీసుకుంటూ నాలుగు సంవత్సరాలు పాటు ట్రైనింగ్ అవుతా రని, అలాగే మెంటార్స్ ట్రైనింగ్ అవుతారని, వాళ్లందరి తోటి ఇంటరాక్ట్ అవ్వడానికి, అలాగే నాచురల్ ఫార్మింగ్ ను ప్రతి పొలంలోకి తీసుకు రావడానికి చేసే క ృషి లో భాగంగా ఈ బ ృందం సందర్శన కలదనన్నారు. ప్రక ృతి వ్యవసాయ సాగు విస్తీర?ం ను పెంచుటకు జర్మన్ ప్రభుత్వం అందిస్తున్న సాయం గొప్పదనన్నారు.లి ఈ సందరరేగా ప్రభుత్వ అంబాసిడర్, బ ృందం వారిని, ప్రత్యేక కార్యదర్శి సన్మానించగా, ప్రత్యేక కార్యదర్శి వారిని జిల్లా కలెక్టర్ వారు, జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేక కార్యదర్శి వారు సన్మానించారు..ఈ కార్యక్రమంలో అకాడమీ ఏ ఓ శివారెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్ర నాయక్, ఎపిసిఎన్ఎఫ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు






## కనిషా'ల వద్ద కొనుగోళ్లు.. లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. వరుసగా రెండు రోజుల పాటు నష్టాలను చవిచూసిన సూచీలు ఈ రోజు పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ దేశీయ సూచీలు లాభాలను ఆర్జించాయి. రెండు రోజులుగా మార్కెట్లు నష్టాల్లో ముగియడంతో మదుపరులు కనిషా'ల వద్ద కొనుగోళ్లకు ఆసక్తి చూపారు. దీని ఫలితంగా సూచీలు లాభాల బాట పట్టాయి.


సెన్సెక్స్ 590 పాయింట్లు, నిఫ్టీ 170 పాయింట్లు లాభపడ్డాయి. రోజంతా సూచీలు లాభాల్లోనే కొనసాగాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ అధిక లాభాలను పొందాయి. ఏషియన్ పేయింట్స్, ఎల్ అండ్ టీ, ట్రెంట్, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ సైతం లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు మాత్రం నష్టాలను మూటగట్టుకున్నాయి. మంగళవారం అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా, ఆసియా మార్కెట్లు స్వల్ప లాభాలతో ముగిశాయి. రూపాయి మారకంతో డాలర్ విలువ 88.10కి చేరింది.




## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రధాని విజయోత్సవ సభకు కర్నూల్ బయలుదేరిన బస్సుకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి




భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 15 పల్లె వెలుగు గురువారం కర్నూలు లో జరగనున్న సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ విజయోత్సవ సభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరు కానున్నందున ఈ సభకు హాజరగుటకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుండి బయలుదేరిన వీఐపీలు, వ్యాపారవేత్తలు, ఎం ఎం ఎస్ ఎం ఇ లు, టాక్స్ పేయర్స్ బుధవారం సాయంత్రం భీమవరం కొత్త బస్టాండ్ నుండి బయలుదేరి వెళ్తున్న ఆర్టీసీ బస్సును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన విజయోత్సవ సభకు వెళ్లే ప్రముఖులకు అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేపు కర్నూలులో జరిగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ విజయోత్సవ సభకు ఈరోజు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు నుండి 400 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. వీరందరికీ త్రాగునీరు, అల్పాహారం, భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కర్నూలు ప్రధానమంత్రి సభకు హాజరై తిరిగి వచ్చేవరకు ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకునేందుకు ఒక లైజన్ అధికారిని బస్సులో వెళ్ళిన వారితో పంపటం జరిగిందని అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు వీరి సమాచారం తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వాణిజ్య పన్నుల శాఖ సంబంధించిన ఒక సీనియర్ ఉద్యోగిని నియమించటం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందరరేలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి.శైలజ, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా జీఎస్టీ అధికారి కేథేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులకండ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం పరిశీలన.

కేసముద్రం, అక్టోబర్ 15( పల్లె వెలుగు :కల్వల గ్రామంలోని ఆదర్శ పాఠశాలలోని బాలికల వసతిగ ృహాన్ని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం కేసముద్రం మండల ప్రత్యేకాధికారి, మహబూబాబాద్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మధు సుధన్ రాజ్ సందర్శించి, వసతి గ ృహంలోని వంటగది, సామాను భద్రపరచు గది, చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశీలించి కేర్ టేకర్ ఉమకు తగు సూచనలు చేశారు. ప్రభుత్వం అందజేసిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్జ్యోతి, కారోబార్ కందిపాటి నాగరాజు, కేర్ టేకర్ ఉమ, వంట సిబ్బంది సుధారాణి, నజ్మా, కవిత తదితరులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు



# పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.





## ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను శంకుస్థాపన చేసిన.... రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 15(పల్లె వెలుగు** పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఎస్. సి. కాలనీ అంగన్వాడీ సెంటర్ సమీపంలో ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో ముస్లిం కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది అని సీతక్క అన్నారు. పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేదల కోసం నిరంతరం పనిచేస్తుందని మంత్రి అన్నారు. ముస్లిం మైనార్టీల కోసం గతంలో ఖబ్రస్తాన్ లకు ప్రహరీ గోడ లను నిధులు ఇచ్చామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ మొదటి విడతలో ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు 140 ఇండ్లు మంజూరి చేసామని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తామని మంత్రి అన్నారు.ఈ సందరరేగా ఏటూరు నాగారం జామ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేసినందుకు మంత్రి కి ముస్లిం సోదరుల తరుపున సీతక్క కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్.ఆర్ టీ ఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు జమ మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, కోశాధికారి సుజావత్ సర్కార్, సులేమాన్, గీయా, అక్బర్, అబ్దుల్ రావుఫ్, వాజిద్ , చాంద్, ఖలీల్, గౌస్, షరీఫ్ ఖాన్, సలీం, గని , ఖాజా, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కమిటి సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జూబ్లీహిల్స్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు: హరీశ్ రావు

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓట్లు చోరీ జరిగిందని ఆరోపిస్తున్న రాహుల్ గాంధీ, తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఓట్లు చోరీపై ఎందుకు మాట్లాడట లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందరరేగా హరీశ్ రావు మాట్లాడుతూ, మాగంటి సునీతను గెలిపించాలని, ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఃఖంలో ఉన్నారని, ఆడబిడ్డలను అవమానించే విధంగా మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. విజ్ఞత మరిచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ ఏం చేశాయో చెప్పాలని హరీశ్ రావు నిలదీశారు. రాహుల్ గాంధీ వచ్చి మొహబ్బత్ కీ దుకాణ్ అంటారని, కానీ హైడ్రా ఏమో హైదరాబాద్ నగరంలో పేదల ఇళ్లను కూల్చివేస్తుందని, ఇదేనా ఆయన చెప్పే మొహబ్బత్ కీ దుకాణ్ అని విమర్శించారు. పండుగ రోజు కూడా పేద ప్రజల ఇళ్లను కూల్చివేశారని ఆరోపించారు. సునీతను ఓడించాలని 20 వేల దొంగ ఓట్లు కూడగట్టుకున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, అప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయని నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడం కూడా కష్టమేనని హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో నీటి దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు.

## కొడుకు పట్టించుకోవడం లేదని రూ. 3 కోట్ల పొలాన్ని ప్రభుత్వానికి అందించిన మాజీ ఎంపీపీ

కొడుకు పట్టించుకోవడం లేదని మనస్తాపం చెందిన ఓ తండ్రి తనకు చెందిన రూ. 3 కోట్ల విలువైన భూమిని ప్రభుత్వానికి అప్పగించారు. ఈ ఘటన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో చోటు చేసుకుంది. ఎల్కతుర్తికి చెందిన మాజీ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, వసంత దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె వివాహం తర్వాత అమెరికాలో స్థిరపడ్డారు. కుమారుడు కూడా అమెరికాలో ఉద్యోగం చేసి 2016లో తిరిగి వచ్చారు.కుమారుడు రంజిత్ హన్మకొండలో భార్య, పిల్లలతో కలిసి సొంతింట్లో నివసిస్తున్నారు. తన భార్య వసంత నాలుగేళ్ల క్రితం మ ృతి చెందారని, అప్పటి నుంచి కుమారుడు తనను పట్టించుకోవడం లేదని శ్యాంసుందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, తన ఆస్తి మొత్తాన్ని తనకు తెలియకుండానే కుమారుడు పట్టా చేయించుకున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే తనను పట్టించుకోని కుమారుడికి ఆస్తి దక్కకుండా తన పేరున ఉన్న మూడెకరాల పొలాన్ని ప్రభుత్వానికి అప్పగించినట్లు శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రులను చూసుకోలేని వ్యక్తికి ఆస్తి అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని, అందుకు అనుగుణంగానే తాను ఈ నిర?యం తీసుకున్నానని ఆయన స్పష్టం చేశారు. ఆ భూమిలో తన భార్య జ్ఞాపకార్థం భవనాలు నిర్మించి ప్రజలకు అంకితం చేయాలని ఆయన కోరారు.

## బీహార్‌లో బీజేపీ రెండో జాబితా విడుదల.. సింగర్ మైథిలీకి టిక్కెట్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తమ అభ్యర్థుల రెండో జాబితాను విడుదల చేసింది. ప్రముఖ గాయకురాలు మైథిలీ ఠాకూర్ అలీ నగర్ నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నారు. మాజీ ఐపీఎస్ అధికారి ఆనంద్ మిశ్రా బక్సర్ నియోజకవర్గం నుండి బరిలోకి దిగనున్నారు. ఈ మేరకు బీజేపీ 12 మంది అభ్యర్థుల పేర్లను, వారు పోటీ చేసే నియోజకవర్గాలను ప్రకటించింది. బీహార్‌లోని మధుబని జిల్లా, బేనిపట్టికి చెందిన మైథిలీ ఠాకూర్ ఇటీవల బీజేపీలో చేరారు. ఒకవేళ అవకాశం వస్తే తాను ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని మైథిలీ గతంలోనే తెలిపారు. ఆమెను ఎన్నికల కమిషన్ ఇదివరకే బీహార్ స్టేట్ ఐకాన్‌గా నియమించింది. రాష్ట్రానికి సాంస్క ృతిక రాయబారిగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బీజేపీ మొత్తం 101 స్థానాలకు గాను ఇప్పటివరకు 83 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సోమవారం 71 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి.




## ఇకపై ఫోన్‌తో బస్సును ఆపేయొచ్చు!

### మహిళల కోసం ఆర్టీసీ 'గమ్యం' యాప్‌లో కొత్త సదుపాయం



ప్రజా రవాణాను మరింత సౌకర్యంగా మార్చేందుకు టీఎసఆర్టీసీ నిర్వహిస్తున్న 'గమ్యం' యాప్‌లో మహిళా ప్రయాణికుల కోసం సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. యాప్‌లో 'ఫ్లాగ్ ఏ బస్సు' ఆప్షన్‌ను నొక్కడం వల్ల మహిళలు రోడ్డుపై ఆర్టీసీ బస్సు ను నిలిపి అందులో ప్రయాణించవచ్చు. అయితే ఈ సదుపాయం సాయంత్రం 7 నుంచి ఉదయం 5 గంటల మధ్య మాత్రమే అందుబాటులో ఉంటుంది. మహిళలు గమ్యం యాప్‌లో 'ఫ్లాగ్ ఏ బస్సు' ఆప్షన్‌ను నొక్కడంతో సెల్ ఫోన్ స్క్రీన్ మొత్తం ఆకుపచ్చ రంగులోకి మారుతుంది. సెల్‌ఫోన్ చేతిలో పట్టుకుని కదపడం వల్ల.. వారిని మహిళా ప్రయాణికులుగా గుర్తించి డ్రైవర్ వెంటనే బస్సు నిలుపుతారు.

## ప్రహరీ గోడ కూలిన ఒకరు మృతి పలువురికి గాయాలు

రంగారెడ్డి జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపాల్టీలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం నెలకొంది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా.. సోమవారం తెల్లవారుజామున స్థానిక వీ కన్వెన్షన్ హాల్ ప్రహరీ గోడ కూలింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై స్థానికులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు సమాచారం. ఇక మ ృతదేహాన్నిసైతం పోలీసులు స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మ ృతుడు గగన్ (50)గా పోలీసులు గుర్తించారు. ఇక వీ కన్వెన్షన్ హల్ ప్రహరీ గోడను అనుకుని అపర? ఆర్ఎంసీ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు షెడ్లుగా వేసుకుని వారు నివాసం ఉంటున్నారు. ఒక్కసారిగా షెడ్లపై గోడ కూలడంతో.. నిద్రిస్తున్న కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి.

## వైసీపీ కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చింది: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

వైసీపీ తన ఐదేళ్ల పాలనలో కోడిగుడ్డును తీసుకువస్తే, టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "గత మూడు రోజులుగా వైసీపీ నాయకులు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఏమాత్రం స్పష్టంగా మాట్లాడటం లేదు. వారి మాటలను ఒకసారి శాంతంగా చూసి, రివ్యూ చేయాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. అక్టోబర్ 14, 2025 ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చారిత్రాత్మక రోజు" అని అన్నారు. గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ హబ్‌ని విశాఖలో స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆయన తెలిపారు. మన రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ. 3,22,000 కోట్లు ఉంటే, సగటున ప్రతి సంవత్సరం రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుంటే ఐదేళ్లలో ఇది రూ. 32,000 కోట్లు వంటి పెద్ద అంకెలకు చేరుతుందని అన్నారు. ఇలాంటి పెట్టుబడిని దేశంలో మొట్టమొదటిసారిగా గొప్ప స్థాయిలో ఆకర్షించడం విషయంలో కొందరు విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని ప్రశ్నించారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, ఇలాంటి గూగుల్ డేటా హబ్ ఆంధ్రకు వెళ్లిందేంటని చాలా రాష్ట్రాలు బాధపడుతున్నాయని ఆయన అన్నారు. కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిందని వైసీపీ విమర్శించడం బాధాకరమని అన్నారు. "మనకి ఏదైనా తెలియకపోతే గూగుల్ చేస్తాం.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.

### నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన.





**కేసముద్రం, అక్టోబర్ 15 పల్లె వెలుగు**: కేసముద్రం మండలం లోని వెంకటగిరి గ్రామంలో ఎంఎన్ఆర్ఇజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి బుధవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివ ృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందరరేగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు. అలాగే ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన వైద్య సహాయం అందించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ బండారి వెంకన్న, ఆర్టీఏ సభ్యులు రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో క్రాంతి, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీరాజ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వివేకవర్ధినిలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.



**కేసముద్రం, అక్టోబర్ 15(పల్లె వెలుగు** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి, "మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా"గా పేరుపొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం మాట్లాడుతూ "డాక్టర్ అబ్దుల్ కలాం జీవితమే ఓ ప్రేరణ. సాధారణ కుటుంబంలో పుట్టి, కఠిన శ్రమతో దేశానికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలు అందించారు. విద్యార్థులు ఆయనలా పెద్ద కలలు కనాలి, వాటిని నెరవేర్చే దిశగా క ృషి చేయాలి. కలాం చెప్పిన "కలలు కనండి వాటిని సాకారం చేసుకునేందుకు క ృషి చేయండి" అనే వాక్యాన్ని జీవితమంతా మంత్రంలా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు నాయకుల అక్రమ అరెస్టులు అన్యాయం.



**కేసముద్రం, అక్టోబర్ 15పల్లె వెలుగు :** హైదరాబాద్‌లో జరగబోయే ఐఎఫ్టియు అనుబంధ భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర ధర్నాకు వెళ్తున్న ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం, భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి పులిగిల్ల బాలమల్లును పోలీసులు అన్యాయంగా అరెస్టు చేయడాన్ని ఐఎఫ్టియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో, చట్ట ప్రకారం అనుమతి తీసుకుని జరుగుతున్న ధర్నాకు వెళ్లకుండా అడ్డుకోవడం, అరెస్టు చేయడం ప్రశ్నించే గొంతుకలను నొక్కివేయడమే అవుతుందని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. "కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ దమనకర వైఖరిని బహిర్గతం చేస్తుందని, ఈ చర్యను వెంటనే వెనక్కి తీసుకోవాలి. కార్మికులపై జరిగే దమన చర్యలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐఎఫ్టియు బలమైన ఉద్యమం చేపడుతుందని స్పష్టం చేశారు.

## కార్మిక హక్కులను రక్షించుకోవాలి

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 15(** బుధవారం ఏఐటీయూసీ ములుగు మండల మహాసభ గుంజ శ్రీనివాస్,పెద్ద కాసు వినోద్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించిన మహాసభలో పాల్గొన్న, ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం,కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండడానికి, నాలుగు కోడ్స్ గా కుదించడం జరిగింది అన్నారు,అంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎవరి ప్రయోజనాలకోసం పనిచేస్తుందో ప్రజలు,కార్మికులు, ఉద్యోగులు,ఆలోచన చేయవలసిన సమయం ఆసన్నమైందని వారు వారుఅన్నారు, కనుక పై చట్టాలను రక్షించుకోవడానికి, కనీస వేతనాలు సాధించుకోవడం కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని జంపాల రవీందర్ పిలుపునిచ్చారు.దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కార్మిక వర్గానికి సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని తీర్పు ఇచ్చినప్పటికీ, పాలకులు మాత్రం అమలు చేయడం లేదు అన్నారు, కనుక సుప్రీం కోర్టు, కేంద్ర ప్రభుత్వం పైన కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే బదులు వాటిని ప్రభుత్వ రంగంలో నిర్వహిస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుంది అన్నారు, అలాగే కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ విధానాలను విరమించుకొని ప్రతి ఒక్కరిని ప్రభుత్వ ఉద్యోగులుగానే గుర్తించాలని ప్రభుత్వం ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని స్కీం వర్కర్స్ అందరినీ రెగ్యులర్ చేయాలని కనీస వేతనాలు 26 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మన హక్కులను సాధించుకోవడం కొరకు అన్ని వర్గాల ప్రజలు కార్మికులు ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జేఏటియుసి మండల అధ్యక్షులుగా పెద్దకాసు వినోద్ ప్రధాన కార్యదర్శిగా గుంజ శ్రీనివాస్ గారలతోపాటు 22 మందిని ఎదుర్కోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు,

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com